
# నూరుశాతం సిఎంఆర్‌పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

2లో...



# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 20 , సెప్టెంబర్ 2024 16 పేజీలు


# వెలుగులోకి వస్తున్న.. అక్రమాలు

అధికార యాంత్రాంగాన్ని కుదిపేస్తున్న వార్త ప్రత్యేక కథనాలు



- తవ్వినకొద్దీ వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- తీగ లాగితే కదిలిన డొంకలు
- సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా పంచాయతీ అధికారులు
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల గుండెల్లో పరుగులు







*భువనగిరి ప్రభాతవార్త:*


నిబంధనలను తుంగలో తొక్కుతూ అందిన కాడికి అడ్డగోలుగా దోచుకుంటూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్న రియల్టర్ల అక్రమాలు తవ్వినకొద్దీ వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. యదేచ్ఛగా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు నిబంధనలకు తూట్లు అనే శీర్షకతో వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి జిల్లా పంచాయతీ అధికారులు స్పందిస్తూ ప్రత్యేక విచారణకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధికారిక వెంచర్లలో ప్రజల అవసరాల నిమిత్తం వదిలిపెట్టిన 10 శాతం భూములను సైతం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమాయక ప్రజలకు అంటగడుతూ నిలువన శట గోపం పెడుతున్న సంఘటనలపై వార్తలో గురువారం ప్రచురితమైన మరో ప్రత్యేక కథనంతో అధికార యంత్రాంగాన్ని కుదిపేసింది.

2లో...

# బిఎల్‌వోల.. ఇంటింటి సర్వే

- నూతన ఓటర్ల నమోదుకు చర్యలు
- అక్టోబర్ 18వరకు ఇంటింటి సర్వే
- అక్టోబర్ 29న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల
- 2025 జనవరి 6న తుది ఓటర్ల జాబితా విడుదల
- గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల హడావుడి

2లో...



*ప్రభాతవార్త సూర్యాపేట :*

గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది రాష్ట్ర ఎన్నికల కమిషన్ 3 దశల్లో ఎన్నికల నిర్వహిస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధంగా ఉంది. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఫారాలను ఇప్పటికే ఉమ్మడి నల్లగొం జిల్లా వ్యాప్తంగా స్వీకరించారు. బిఎల్వోలు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టారు. ఒకటి జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి నూతన ఓటర్లుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# పనితీరు మార్చుకోకపోతే.. చర్యలు తప్పవు



- గరిడేపల్లిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన
- ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనికీ
- ఎంపిడివో,ఎంపివో, పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు

2 లో..

*గరిడేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వ అధికారులు బాధ్యతతో పనిచేయాలని,పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. గరిడేపల్లి మండలంలో గురువారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు.మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని, గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనికీ చేశారు. పలు విషయాలపై, రైతులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఆయన తహసిల్ధార్ కవితను అడిగి తెలుసుకున్నారు.

# దరణి పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

2లో...

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*పెన్‌పహాడ్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ధరణిలో పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ఉద్యోగులు విధులపట్ల అలసత్వం వహిస్తే సహించబోమని ,ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ,ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు.

# పిల్లలకు విద్యతో పాటు విలువలను నేర్పించాలి




2 లో..

## బిఎల్‌వోల ఇంటింటి సర్వే

ప్రభాతవార్త సూర్యాపేట :

**మొదటి పేజీ తరువాయి:** అంతేకాకుండా ప్రస్తుతము గ్రామాల్లో లేనివారి, మృతి చెందిన వారి వివరాలను గుర్తిస్తున్నారు. ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగిన వారి వివరాలను గుర్తిస్తున్నారు. ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగిన వారిని కూడా విచారించి గుర్తించి తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్లగొడ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475, నల్గొండ జిల్లాలో 844, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఎన్నికల ముందు కొత్త ఓటర్ల నమోదు లేని వారి తొలగింపు తదితర కార్యక్రమాలు చేపడతారు. నల్లగొండ జిల్లాలో ఆగస్టు 20 నుండి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. అక్టోబర్ 18 వరకు ఇంటింటి విచారణ చేయనున్నారు. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలు క్రమబద్దీకరించడం, ఓటర్ల జాబితాలో ఫోటోల మార్పులు, పోలింగ్ కేంద్రాల హద్దుల నిర్ధారణ తదితర ప్రక్రియను చేపట్టనున్నారు. అక్టోబర్ 19 నుంచి 28 వరకు సమీకృత ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురిస్తారు. అక్టోబర్ 29న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. అభ్యంతరాలను అక్టోబర్ 29 నుంచి నవంబర్ 28 వరకు స్వీకరిస్తారు. నవంబర్ 24 వరకు అభ్యంతరాలపై వివరణ ఇస్తారు. 2025 జనవరి 6న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఫారం 6, ఫారం 7, ఫారం 8కి దరఖాస్తు స్వీరించారు. కోదాడ నియోజకవర్గంలో ఫారం 6కు 292, ఫారం 7కు 236, ఫారం ఎనిమిదికి 508 దరఖాస్తులు వచ్చాయి. సూర్యాపేట నియోజకవర్గంలో ఫారం ఆరుకు 425 ఫారం ఏడుకు 303, ఫారం 8కి 799 దరఖాస్తులు వచ్చాయి. తుంగతుర్తి నియోజకవర్గంలో ఫారం ఆరుకు 599, ఫారం ఏడుకు 241 ఫారం ఏనిమిదికి 732 దరఖాస్తులు వచ్చాయి. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో ఫారం ఆరుకు 528, ఫారం ఏడుకు 152 ఫారం ఎనిమిదికి 412 దరఖాస్తులు వచ్చాయి. భువనగిరి నియోజకవర్గంలో ఫారం ఆరుకు 1,3356 దరఖాస్తులు, ఫారం ఏడుకు 735, ఫారం ఎనిమిదికి 2,902 దరఖాస్తులు వచ్చాయి. ఆలేరు నియోజకవర్గంలో ఫారం ఆరుకు 1828, ఫారం ఏడుకు 404, ఫారం ఎనిమిదికి 3215 దరఖాస్తులు వచ్చాయి. నకిరేకల్ నియోజకవర్గంలో ఫారం ఆరకు 860, ఫారం ఏడుకు 340, ఫారం 8కి 1221 దరఖాస్తులు వచ్చాయి. మానుగోడు నియోజకవర్గంలో ఫారం ఆరకు 1133, ఫారం ఏడుకు 1272, ఫారం 8కి 2249 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ నియోజకవర్గంలో ఫారం ఆరకు 755, ఫారం ఏడుకు 588, ఫారం 8కి 1550 దరఖాస్తులు వచ్చాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఫారం ఆరకు 1048, ఫారం ఏడుకు 513, ఫారం 8కి 2291 దరఖాస్తులు వచ్చాయి. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఫారం ఆరకు 873, ఫారం ఏడుకు 240, ఫారం 8కి 1224 దరఖాస్తులు వచ్చాయి. దేవరకొండ నియోజకవర్గంలో ఫారం ఆరకు 2329, ఫారం ఏడుకు 315, ఫారం 8కి 1586దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో ఇప్పటిరకు 90% సర్వే పూర్తి చేశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 93%, దేవరకొండలో 88%, నకిరేకల్ నియోజకవర్గంలో 92%, మిర్యాలగూడ నియోజకవర్గంలో 87%, ఇంటింటి సర్వే బిఎల్‌వోలు పూర్తి చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఈ నెల 11 వరకు ఓట్లనమోదు, తొలగింపుకు, సవరణలకు 36,054 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 6998 దరఖాస్తులు రాగా, సూర్యాపేట జిల్లాలో 1844, యాదాద్రి భువనగిరి జిల్లాలో 3184 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ జిల్లాలో 3268, సూర్యాపేట జిల్లాలో 932, యాద్రాద్రి భువనగిరి జిల్లాలో 1139 దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల జాబితాలో పేర్లు, చిరునామా, సూర్యాపేట జిల్లాలో 932, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1139 దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల జాబితాలో పేర్లు చిరునామా సూర్యాపేట జిల్లాలో 2451, నల్గొండ జిల్లాలో 10121 యాదాద్రి భువనగిరి జిల్లాలో 6117 దరఖాస్తులు వచ్చాయి. గ్రామపంచాయితీ ఎన్నికలలో భాగంగా రిజర్వేషన్లకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతుందని. రిజర్వేషన్లు ఖరారు చేసే బాధ్యత బీసీ కమిషన్‌కు ప్రభుత్వము అప్పగించిందని. త్వరలో రిజర్వేషన్ల ప్రక్రియ ఖరారు కానుంది. ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి గ్రామపంచాయతీ ఎన్నికలప్రక్రియను ప్రారంభించనున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయితీలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది.

## వెలుగులోకి వస్తున్న అక్రమాలు

భువనగిరి ప్రభాతవార్త:

**మొదటి పేజీ తరువాయి:** ఈ విషయంపై వారం రోజుల్లోపు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలంటూ క్షేత్రస్థాయిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మండల పంచాయతీ అధికారులకు జిల్లా స్థాయి అధికారుల నుంచి ప్రత్యేక ఉత్తర్వుల్లో ఆదేశాలు అందాయి. ఇది ఇలా ఉండగా ఫామ్ లాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల విక్రయాలకు అండగా నిలుస్తున్న రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులపై శాఖ పరమైన విచారణ జరిపించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాధానం.

## నూరుశాతం సిఎంఆర్‌పూర్తి చేయాలి.

ప్రభాతవార్త, సూర్యాపేట :

సెప్టెంబర్ 30 వరకు సిఎంఆర్ 10% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు డిఆర్‌డిఓ, డిస్ట్రిక్ కోఆపరేటివ్, వ్యవసాయ శాఖ ఆధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 23-24 సంవత్సరానికి గాను రబి, ఖరీఫ్ లకు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను సెప్టెంబర్ 30 లోగా 100% పూర్తి చేసే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 23-24 రబి ఖరీఫ్ సంబంధించి డీటీలతో మిల్లుల వారిగా సమీక్షించారు. సివిల్ సప్లై డిటీలు వారిగా కేటాయించిన మిల్లుల వారిగా ప్రతిరోజు పరిశీలించి త్వరగా అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 24-25 ఖరీఫ్ సీజన్ ముందస్తు ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. గన్ని బ్యాగుల వివరాలు, టార్పాలిన్, ప్యాడీ క్లీనర్స్, క్లస్టర్ వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు 3,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు, జిల్లాలో ధాన్యం కొనుగోలు కొరకు 206 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బివిస్ లత, డిసిఎస్‌ఓడి రాజేశ్వర్, డిఆర్‌డిఓ వివి అప్పారావు , డిసిఓ పద్మ, వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఏసీఎస్‌ఓ శ్రీనివాసరెడ్డి, డీటీలు నాగలక్ష్మి, రాజశేఖర్, రామ్‌రెడ్డి, టిపిలు పాల్గొన్నారు.

## పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**- గరిదేపల్లిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన**

**- ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ**

**- ఎంపిడివో,ఎంపివో, పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు**

గరిడేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి:** రైతుల భూములకు సంబంధించిన పనులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన సూచించారు. ఎంపిడివో కార్యాలయంలో జరుగుతున్న ఓటర్ల నమోదు, విభజన అంశాలపై ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు,ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని వివిధ అంశాలపై ఆయన వివరించారు. ఈసందర్భంగా గరిడేపల్లికి చెందిన పాతకోటి లింగారెడ్డి స్థానిక వార్డులలో ఉన్న అనేక ఓటర్లను ఎలాంటి సంబంధంలేని ఇతర వార్డులలోకి కొంతమంది మార్చుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మార్పులు, చేర్పుల పేరుతో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని, భవిష్యత్తులో వార్డులలో నిలబడి పోటీచేసే రాజకీయ నాయకులకు అనుగుణంగా ఓటరు జాబితాను తయారు చేస్తున్నారని ఈవిషయంపై పంచాయతీ కారయదర్శికి పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవటం లేదన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తు ఈవిషయంపై తహసిల్దార్, ఎంపిడివోకు రాతపూర్వకమైన పిర్యాదు చేస్తే పరిశీలిస్తారని, తనకు పిర్యాదు చేసినా పరిశీలిస్తానని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 13న విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై ఓటరు చేర్పులు,మార్పుల విషయంలో ఎలాంటి అభ్యంతరం ఉన్నా వెంటనే రాతపూర్వకమైన పిర్యాదు చేయాలని సూచించారు. విచారణలో అవకతవకలు జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 28న ఓటరు జాబితాను అన్ని రాజకీయ ప్రతినిధులకు అందచేయాలని కలెక్టర్ సూచించారు. మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతు ఓటర్ల నమోదు, చేర్పులు,మార్పులు ప్రక్రియపై ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో టమకా వేయించి, గ్రామసభలను ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత అవగాహన కలుగుతుందని, ఉపయోగం ఉంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతు సూచన మంచిగా ఉందని దీనిని పరిశీలించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాయానికి ఆకస్మికంగా వెళ్లారు. పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించగా ఇంటి పన్నుల వసూలు అయిన ఎలాంటి వివరాలు కూడా రికార్డులలో ఎందుకు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసూలయిన డబ్బులు అధికారుల ఆదేశాలతో ఖర్చు చేసినట్లు పంచాయతీ సిబ్బంది కలెక్టర్‌కు చెప్పగా, అకౌంట్లో జమ చేయకుండా,రికార్డులలో నమోదు చేయకుండా,ప్రత్యేక అధికారి అనుమతి లేకుండా లక్షల రూపాయలు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఖర్చు చేసిన వాటికి సంబంధించిన బిల్లులు,ఓచర్స్ లేకపోవటం పట్ల కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత రికార్డులను ఆయన కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లారు. సంబందిత ఎంపిడివో,ఎంపివో, పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట డిపివో నారాయణరెడ్డి, గరిడేపల్లి తహసిల్దార్ బండ కవిత, ఎంపిడివో సరోజలు ఉన్నారు.

**షోకాజ్ నోటీసులు :**

గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సంఘనపై ప్రత్యేక అధికారి ఎంపిడివో సరోజ,ఎంపివో షేక్ మౌలానా,గతంలో పనిచేసిన,ప్రస్తుతం పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తు విచారణ జరపాలని డిపివోను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.

## ధరణి పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**...కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**...తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

పెన్‌పహాడ్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:

ధరణిలో పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ఉద్యోగులు విధులపట్ల అలసత్వం వహిస్తే సహించబోమని ,ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ,ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు.మండలంలో జరుగుతున్న ఇంటింటి సర్వే వివరాలను ఇన్చార్జ్ తహసీల్దార్ ధరావత్ లాలునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో తప్పొప్పుల సవరణ,మరణ ద్రువీకరణ గుర్తించి వాటిని తొలగించేందుకు కృషి చేయాలని , మార్పులు,చేర్పులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ధరణిలో 8పిపిస్ సమస్యలు ,మరో 4 ఇతర సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.మండలంలోని ఓటరు జాబితా సవరణలో పంచాయతీ కార్యదర్శులు వచ్చిన నివేదిక ప్రకారం 166మందిని గుర్తించి ,తొలగించినట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు.సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి కార్యస్థాన వివరాలను కలెక్టర్ తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఐ హాజి ఉన్నిసా,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు విద్యతో పాటు విలువలను నేర్పించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

పిల్లలకు విద్యతో పాటు విలువలను నేర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డివిఎం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు విద్యాబుద్దులు ఇవ్వాలని ఆస్తులు కాదని, దానిని పరిపూర్తి చేసేది ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ రంగంలో అనేక సమస్యలు ఉంటాయని వాటిని పరిష్కరించుకుంటూ ఉన్న వనరులతో మంచి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు తరాన్ని తయారు చేసే వారని ఏ ఉద్యోగంలో లేనంత సంతృప్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటుందని అందువల్ల కష్టపడి పనిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. గతంలో పాఠశాలలు ఉండేవి కావని, చెట్ల కింద, గుళ్లో గురువులు పాఠాలు చెప్పేవారని వాటిని గుర్తు తెచ్చుకొని కష్టపడి పనిచేస్తూ విద్యార్థులు సైతం కష్టపడి నేర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు కష్టపడే మనస్తత్వాన్ని ప్రాథమిక పాఠశాల దశ నుండే నేర్పించాలని సమయాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం బాధాకరమని ఈ పరిస్థితులలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పూర్తి కట్టుదిట్టంగా నిర్వహిస్తామని ఆ విధంగా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ప్రత్యేకించి ప్రధానోపాధ్యాయులు బాగా పనిచేస్తే ఉపాధ్యాయులు కష్టపడి పనిచేస్తారని అందరూ బాగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగి పని చేయకపోతే అతడు మాత్రమే నష్టపోతాడని అదే ప్రభుత్వ ఉద్యోగి పని చేయకపోతే ప్రజలు నష్టపోతారని అన్నారు. ప్రజలకు లబ్ది కలిగేలా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో గురుకులలో పనితీరు చాలా అద్వానం

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:**

రాష్ట్రంలో గురుకులలో పనితీరు చాలా అద్వాన్నంగా ఉన్నదని ఓబీసీ మెఓర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమళ్ల అనంద్‌గౌడ్ అన్నారు. గురువారం ఓబీసీ మోర్చా అధ్వర్యంలో హాలియాలోని బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా హాస్టల్ పరిస్థితిని సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యా యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాటాడుతూ గురుకులలో అధ్యాపకుల కొరత ఉందని, గత రెండు నెలలుగా పురుగులు బట్టిన బియ్యాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. 40 రోజులుగా ఇంగ్లీష్ టీచర్ లీవ్‌లో ఉన్నారని, గణిత, ఫిజిక్స్ సబెక్టల అద్యాపకుల కొరత కూడా ఉన్నదన్నారు. ప్రభుత్వం అదికారులను బదిలీ చేయడం మాత్రమే సరిపోదని మరో సారి ఇలాంటి ఇబ్బందులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం గురుకులను కాపాడాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో కామారెడ్డి బీసీ



డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు సంజయత్ గనాతే, కోశాదికారి అకారపు రమేష్, రాజునే, మెండే అనిల్‌కుమార్, మదన్‌మోహన్, ఏడుకొండ హరి, కనకయ్య, చండేశ్వర్, నాగరాజు, ముద్ద నవీన్, గోగు వెంకన్న, మర్రి వెంకటయ్య, లింగయ్య, శంకర్, ప్రవీణ్, లాలయ్యగౌడ్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:**

గురుకుల పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. గురువారం గురుకుల జెఏసీ, టీఎస్ యూటీఎఫ్ అద్వరంయంలో హాలియా నిర్మల స్కూల్ అవరణలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల తుమ్మడం నందు నల్ల బ్యాడ్జీలను ధరించి ప్లకార్డులను ప్రదర్శిస్తూ మద్యాహ్నా భోజన సమయంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అశాస్త్రీయమైన సమయ పాలన విద్యార్థులకు మానసిక వత్తిడిని కల్పించే టైం టేబుల్‌ను సవరించాలని మౌలిక వసతులను కల్పించాలని, ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని, మెస్ చార్జీలను పెంచాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని కోరారు. అనుముల మండల ప్రదాన కార్యదర్శి రవీందర్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు చెన్ను వెంకట్‌రెడ్డి, సునీత, కృష్ణవేణి, లూసీమేరీ, సయ్యద్‌మియా, షాబుద్దీన్, ప్రశాంత్‌కుమార్, గురుకులపాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు గురువారం ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిర్ర గూడూరు గ్రామీనికి చెందిన పర్రేపాటి విష్ణు, ముద్రబోయిన అజయ్ ప్రభుత్వ అనుమతులు లేకుండా బిక్కేరు వాగు నుండి ఇసుకను తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ తోడ్పాటు అభినందనీయం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పంతంగి గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ అన్నారు. గ్రామంలోని జెడ్పీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు రూ.4.79 లక్షలతో సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, సైండిల్‌లను గురువారం ఆ గ్రామ మాజీ సర్పంచు బాతరాజు సత్యంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. ప్రతి పారిశ్రామికవేత్త దివీస్‌ను ఆదర్శంగా తీసుకుని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు ప్రసాద్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా పాలనను కొనసాగించలేరు

**బీబీనగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



రాష్ట్రంలో అక్రమ అరెస్టులతో ప్రజా పాలన కొనసాగించలేరని మండల మాజీ రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ఆరోపించారు. రైతుల పిలుపు మేరకు ప్రజా భవన్ ముట్టడి సందర్భంగా గురువారం బీబీనగర్‌లో బొక్క జైపాల్‌రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ అక్రమ నిర్భందాలతో రైతులను మోసగించలేరన్నారు. మోసపూరిత మాటలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ప్రజా, రైతు ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. తక్షణం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేయా లన్నారు. లేని పక్షంలో రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ సర్కార్ కొట్టుక పోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పాఈర్ట మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, జక్కి నగేష్, బాషబోయిన బాల ప్రసాద్, కందాడి బాల్‌రెడ్డి, అలా ్వల్ లింగారెడ్డి, కసగోని కృష్ణగౌడ్, ములగరం మల్లేశం, బానోతు స్వామి నాయక్, వెంకటేశం తదితరులున్నారు.

## బీఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:** రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ నాయకులను హాలియా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, బీఆర్ఎస్ యూత్ అద్యక్షులు పగడోజు సైదాచారి తదితరులు ఉన్నారు.



## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 68వ పాఠశాలల అండర్ 14,అండర్ 17 బాల బాలికల క్రీడా కారుల మండల స్థాయి సెలక్షన్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భార్గవి ప్రారంభించారు. ఈ రోల చివరి వారంలో జరిగే జిల్లా స్థాయి టోర్నమెంట్స్‌లో ఎంపికైన క్రీడా కారులు పాల్గొంటారు. సుమారు 400 మంది క్రీడా కారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్నా భోజన వసతిని ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రీడా పోటీలను బిక్కు, లింగయ్య, బావన, కిష్ణమూర్తి, శ్రీదేవి, సునిత, శోభ, కవిత తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రాంనగర్‌లోని అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డా॥శ్వేతా ప్రియాంక-సుదీర్‌ల దంపతులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మంచికంటి భాస్కర్‌గుప్తా, తాడూరి పరమేష్, చెరుకు రాకేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చెవ్వగోని వెంకటేశంగౌడ్, వర్కాల కుమార్, తోర్పునూరి బాబు, చెరుకు అశోక్, తోర్పునూరి నర్సింహా, టి.రవి, చెరుకు శ్రీను, టి.జంగయ్య,బాలగోని నర్సింహా, టి.మల్లేశం, మహేష్, శ్రీశైలం, ఉప్పాగుల వెంకటేశం, కల్లెం నాగరాజు, సందగళ్ల నాగరాజు, తోర్పునూరి లింగస్వామి, చెవ్వగోని గణేష్ తదితరులున్నారు.

## గ్రామీణ తపాలా జీవిత భీమా ఒక వరం



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 19:** గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ తీసుకువచ్చిన జీవిత భీమా పేద, మద్యతరగతి కుటుంబాలకు ఒక వరం లాంటిందని పోస్టాఫీసర్ అసిస్టెంట్ సూపరిడెంట్ ఏఎస్‌పీ రాజానర్సింహాగౌడ్ అన్నారు. ఇటీవల నాయుడుపాలెం గ్రామానికి చెందిన ముడావత్ జగన్‌నాయక్ యాక్సిడెంట్‌లో మృతి చెందగా జగన్ గత 11 నెలల క్రితం హజారీగూడెం గ్రామ తపాలా శాఖలో జీవిత భీమా చేశారు. ఈభీమా ద్వారా 8,30,470 రూపాయలను భార్య ముడావత్ పార్వతికి గురువారం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను వినియోగించుకోవాలని కుటుంబంలో ఎవరైనా అకాల మరణం చెందింతే ఈజీవిత భీమా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నర్సింహారెడ్డి, హజారీగూడెం, రామడుగు బీపీఎమ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, మంచికంటి శ్రీనివాస్, ఏబీపీఎమ్ సయ్యద్ నుస్రత్ రఫీ, గ్రామస్థులు షేక్ జలీల్‌పాష, వీర్రాజు, జానపాటి బుగ్గయ్య, సత్యనారాయణ, చిమట బాలసైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

నేను అనగా కోడూరు శాంతి ప్రియ భర్త కలగోట్ల గౌరీ శంకర్ రెడ్డి . నా పేరు నా యొక్క ఆధార్ కార్డులో , పాన్ కార్డులో , SSC మెమోలో కోడూరు శాంతి ప్రియ అని కలదు. నా యొక్క పాస్పోర్టులో కలగోట్ల శాంతి ప్రియ అని ఉన్నది. ఇప్పుడు నేను ఈ పేరును కోడూరు శాంతి ప్రియగా మార్చుకున్నాను.

# కాలువలో మొసలి కలకలం

– ఘటన స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామ రెవెన్యూ శివారు పంట పొలాల వద్ద బుధవారం సాగునీటి కాలువలో మొసలి కలకలం రేపింది. ప్రత్యక్ష సాక్షి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మండల పరిధిలోని బరాకత్ గూడం గ్రామ రెవెన్యూ శివారు పరిధిలోని బరాకత్ గూడెం గ్రామానికి చెందిన కాశీం అనే రైతు తన కుమారుడు అబ్దుల్ కలాంను తమ పొలం వద్ద మోటార్ ఆన్ చేయమని చెప్పగా మధ్యాహ్న సమయంలో అబ్దుల్ కలాం పొలం వద్ద మోటార్ ఆన్ చేసేందుకు వెళ్ళగా అటుగా వెళుతున్న కాలువ నీటిలో మొసలి ప్రత్యక్షమయవడంతో మొసలని చూసిన అబ్దుల్ కలాం భయభ్రాంతులకు గురై స్థానిక గ్రామస్తులకు సమాచారం అందించగా వారు స్థానిక మునగాల తహసిల్దార్ ఆంజనేయులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అనంతరం తహసిల్దార్ ఆంజనేయులు ఘటనా స్థలానికి చేరుకొని అబ్దుల్ కలాంతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకొని కాలువ పరిసర ప్రాంతాలను మునగాల చిలుకూరు రెవెన్యూ అధికారులతో, స్థానిక రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ప్రత్యక్షంగా చూసిన అబ్దుల్ కలాం విచారించి జరిగిన ఘటనను తహసిల్దార్ ఆంజనేయులు జిల్లా అటవీ శాఖ అధికారికి తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ..



మొసలి సంచరించిన కాలువ ఉన్న ప్రదేశం మునగాల రెవెన్యూ పరిధిలోనిది కాదని, చిలుకూరు మండలం పోలేని గూడెం రెవెన్యూ పరిధిలోనిధి కావడంతో చిలుకూరు తహసిల్దార్‌కి సమాచారం ఇవ్వడం జరిగిందని, చిలుకూరు ఆర్ఐ, తాను ఘటన స్థలాన్ని పరిశీలించి జిల్లా అటవీ శాఖ అధికారికి సమాచారం అందించగా వారు స్పందించి రేపటినుండి కాలువ పేరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తామని తెలిపారని, కావున మొసలి కలకలం సంఘటన విషంలో మండల పరిధిలోని బరాకత్ గూడెం ముకుందాపురం గ్రామ రెవెన్యూ ప్రాంతంలోని రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు, సాగునీటి కాలువలోకి దిగేటప్పుడు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ఆంజనేయులు సూచించారు.

# అనారోగ్య సమస్యతో తల్లిదండ్రులేని పేద విద్యార్థిని మృతి

మునగాల ప్రభాతవార్త:

అనారోగ్య సమస్యతో తల్లిదండ్రులు లేని పేద విద్యార్థి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలో గణపవరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గణపవరం గ్రామంలో నిరుపేద రజక కుటుంబానికి చెందిన పగిళ్ల బ్రహ్మయ్య భార్య నాగేంద్ర దంపతులకు ఒక కుమార్తె మహేశ్వరి మరొక కుమారుడు సాయి భార్గవ్ సంతానంగా ఉండగా గత 5 సంవత్స రాల క్రితం భార్యభర్తలైన పగిళ్ల బ్రహ్మయ్య నాగేంద్రలు ఇరువురు అనారోగ్య సమస్యతో మరణించారు. వీరి మరణంతో అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలు మహేశ్వరి, సాయిభార్గవ్ అమ్మానాన్న లేకపోయినా పేదరికం విజృంభిస్తున్న కన్నీటి గాథ మధ్యన ఆత్మ స్థైర్యంతో ప్రభుత్వ పాఠశాలలో తమ చదువును కొనసాగిస్తూ తన నాయనమ్మ అయిన నిరుపేద వృద్ధురాలు వద్ద గణపవరం గ్రామంలో నివాసం ఉంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం మహేశ్వరి తీవ్ర అనారోగ్యానికి గురై జ్వరంతో నిరసించడంతో ప్రాథమికంగా గ్రామంలోని వైద్యం చేయించగా ఆరోగ్యం మరింత విషమించడంతో సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించగా వైద్య సహాయం పొందుతుండగానే తనకు వచ్చిన



జ్వరం వల్ల లివర్ ఇన్‌స్పెక్షన్స్ సోకి మెరుగైన వైద్య అందించే పరిస్థితి లేక ఆర్థికంగా ఆదుకునే బంధువులు, కుటుంబ సభ్యులు లేకపోవడంతో చిన్నారి మహేశ్వరి తన జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తూ బుధవారం రాత్రి కన్ను మూసింది. మృతి చెందిన మహేశ్వరి మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువు తుండగా, తమ్ముడ పగిళ్ల సాయి భార్గవ్ గణపవరం ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నాడు. మహేశ్వరి మృతితో గణపవరం గ్రామంలో విషాధఛాయలు అలుముకోగా, విధి వక్రీకరించి తల్లిదండ్రులను కోల్పోయిన మహేశ్వరి మరణంతో నేడు తమ్ముడు సాయి భార్గవ్ అక్క తోడు లేక ఒంటరి వాడు కావడం పలువురిని కంటతడి పెట్టించింది. ఈ కన్నీటి గాదని చూసిన గ్రామస్తులు మహేశ్వరి తుమ్ముడు చిన్నారి బాబు సాయి భార్గవ్ భవిష్యత్తు కోసం ఎవరైనా ప్రైవేట్ స్కూల్‌లో చదివించడానికి దాతలు ముందుకు రావాలని, మానవతా హృదయం సహాయం చేసే గొప్ప మనసు ఉన్నవారు ఎవరైనా ఉంటే ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయగలరని వేడు కుంటున్నారు. ఇప్పటికే గ్రామస్తు లంతా చందాలు వేసి మహేశ్వరి అంత్యక్రియలను నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. మహేశ్వరి మృతదేహాన్ని గురువారం గణపవరం గ్రామంలోని వారి నివాసంలో కరివిరాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, మునగాల ఆదర్శ ప్రిన్సిపాల్ బూర సైదులు గౌడ్, కరివిరాల మునగాల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు సందర్శించి ఆర్థిక సహాకారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ స్పందిస్తూ పేద విద్యార్థిని మహేశ్వరి అకాల మృతితో అనాథ అయిన చిన్నారి సాయి భార్గవ్ విద్యా వసతి భవిష్యత్తు కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నారు అని తెలిపారు. ఎవరైనా స్పందించి పేద కుటుంబానికి ఆర్థిక సహాకారం చేయదలిస్తే ఫోన్ పే నెంబర్ 9603713065 శతకోటి వీరయ్యకు చేయగలరని, లేదా మహేశ్వరి, సాయి భార్గవ్‌ల నాయనమ్మను స్వయంగా కలిసి అంద జేయవచ్చునని వారు కోరారు.

# హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమిస్తాం

నడిగూడెం,సెప్టెంబర్19, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2లక్షల రుణమాఫీ ఆగష్టు 15లోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చి 50 శాతం కూడా చేయకపోవడంతో బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లకుండా ముందస్తుగా మండల బీఆర్ఎస్ నాయకులను గురువారం పోలీసులు అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఉన్న దేవుళ్ళందరిపై ఒట్లు వేసి రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని ఓట్లు వేయించుకుని నేటి వరకు పూర్తి రుణమాఫీ చేయకపోవడం అన్యాయమన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరెడ్డి, బొల్లం శ్రీనివాస్, భువనగిరి ఉపేందర్, దాసరి శ్రీనివాస్, పొలంపల్లి వెంకటేశ్వర్లు, యాపాకుల వీరస్వామి, నూకపొంగు వీరయ్య, శ్రీను, నాగేశ్వరరావు, గురుస్వామి, గంగరాజు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి

నడిగూడెం,సెప్టెంబర్19, ప్రభాతవార్త :



మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని మత్తు పదార్థాలకు అలవాటు జీవితాలను బలి చేసుకోవద్దని ఎస్సై అజయ్‌కుమార్ యువతకు సూచించారు. స్థానిక కస్తూరిభా బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులంతా డ్రగ్స్, గంజాయి, తదితర హానికరమైన పదార్థాల గురించి తెలుసుకుని దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటరమణ, ఏఎస్సై మల్సూర్, జగన్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.




# బాలికలకు విద్యాఆరోగ్యంపై అవగాహన

నడిగూడెం,సెప్టెంబర్19, ప్రభాతవార్త :



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం విద్యాఆరోగ్యంపై అవగాహణ కార్యక్రమాన్ని బాలరక్షా భవన్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు విద్యార్థి దశలో ఆలోచన విధానం, విద్యార్థి పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగ ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా మాట్లాడుతూ .. సమాజంలో విద్యార్థుల ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని, ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నమ్మకాలను, వమ్ము చేయకుండా చదువుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలన్నారు. చైల్డ్ లైన్ అధికారి ఉమా మహేశ్వరి మాట్లాడుతూ .. చైల్డ్ లైన్ అనేది పిల్లల కోసం స్నేహం చేసే చైల్డ్ దోస్తీ 1098 అని, పిల్లలకు సమస్యలు, బాలకార్మికులు బాలికలపై వేధింపులు జరిగితే ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి లక్ష్మీ మాట్లాడుతూ .. విద్యార్థి దశలో పిల్లలు తీసుకునే నిర్ణయాలు జీవితంలో పునాదుల్లా ఉంటాయన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ. హెచ్. వాణి, ఉపాధ్యాయులు వసంత, రాజేశ్వరి, రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా

కోదాడ ప్రభాతవార్త:



పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించనున్నట్లు కోదాడ ఎంపీడీవో రామచందర్ రావు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలంలో గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా, అభ్యంతారల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పనపై మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు స్వీకరించారు. జాబితాపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, ఎటువంటి అభ్యంతరాలు ఉన్న గ్రామపచంయాతీ కార్యదర్శులను కలిసి సవరణ చేసుకోవాలన్నారు. తదుపరి డిపిఓ ఆదేశాల మేరకు ఈనెల 28న వార్డుల వారీగా తుది జాబితాను ప్రచూరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, తొండపు సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పుగండ్ల శ్రీను, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్, జనసేన నాయకులు కస్తూరి సురేష్, కొల్లు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**కోదాడ ప్రభాతవార్త:** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మున్సిపల్ కమీషనర్ రమాదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్టీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థుల బాల్య దశనుండే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని సంబంధిత క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, కౌన్సిలర్ లంకెల రమ, నిరంజన్ రెడ్డి, మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై రాజకీయ పక్షాలతో సమావేశం

నడిగూడెం,సెప్టెంబర్19, ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2024 ఓటర్ల జాబితాపై రాజకీయా పక్షాల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదుకు మార్పులు, చేర్పులు జరుగుతున్నందున అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అధికారులు సూచించారు. ఓటర్ల నమోదు విషయం లో మార్పులు, చేర్పులకు సంబంధించి ఫారాలపై అవగాహన కల్పించారు. అభ్యంతరాలు, తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, అధికారులు పాల్గొన్నారు.

## శ్రమధానం

నడిగూడెం,సెప్టెంబర్19, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రమధానం నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో చెట్ల కొమ్మలను, చెత్తను, మరుగునీరును తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, పల్లె దవాఖానా డాక్టర్ హరినాధ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, సిబ్బంది వెంకన్న, వెంకటమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## డిండి యువత చేయూత

డిండి,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండిలో ఎవరు మృతిచెందిన కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికి ఏదో ఒకరంగా సహకరించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన డిండి యువత చేయూత సభ్యులు గురువారం అవుట లక్ష్మమ్మ అనే మహిళ మృతిచెందడంతో రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్, నూనె జనార్ధన్, కొంపెల్లి వేణుగోపాల్, కొట్ర మధు, దుబ్బ రవి, గుర్రం శేఖర్, కటికర్ల లింగమయ్య, డిజె మల్లేష్, మునగపాటి శ్రీను, చింతపల్లి నరేష్, బిక్కుమండ్ల రంగయ్య, నూకం ఆంజనేయులు, బొల్లె శైలేష్, పులిగిల్ల శ్రీపతిరావు, రమేష్ గోల్డ్, మాడిశెట్టి సత్యం(ఎస్ఐ) తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి లడ్డు అందజేత

కట్టంగూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



తన అభిమాన నాయకునిపై ఉన్న ప్రేమతో ఓ యువనాయకుడు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో నిర్వహించిన వేలం పాటలో పాల్గొని లడ్డును గెలుపొంది మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మునుకుంట్లకు చెందిన బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు వల్లపు రమేష్‌యాదవ్ మునుకుంట్లలో జరిగిన వేలంపాటలో గెలుపొంది లడ్డూను గురువారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదును చేపట్టాలి

బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయరామారావు

**కట్టంగూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త** తెలంగాణ వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టాలని బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రి డాక్టర్ విజయరామారావు పిలుపునిచ్చారు. బిజెపి సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన మండలంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా డాక్టర్ విజయరామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతి బిజెపి కార్యకర్త సైనికుని వలె ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించా లన్నారు.ఈ సందర్భంగా తొలిసారిగా ఇక్కడకు విచ్చేసిన రామారావుకు బిజెపి శ్రేణులు మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురికి బిజెపి సభ్యత్వ నమోదును అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, దళితమోర్చ రాష్ట్ర కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండల వెంకన్న, దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి నీలం నాగరాజు, మండల యువ మోర్చ అధ్యక్షులు బత్తిని నాగరాజుగౌడ్, నాయకులు తాటిపాముల శ్రీనివాస్, నకిరెకంటి లక్ష్మీ, జూలూరు నాగరాజు, పూల జలేంధర్‌చారి పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాపై రాజకీయపార్టీల నేతలతో సమావేశం

కట్టంగూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయా రాజకీయపార్టీల నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈసమావేశంలో మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు గద్దపాటి వెంకటేశ్వర్లు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, బిఎస్‌పి నాయకులు మేడి శ్రీను తదితరులు పాల్గొని తమ సలహాలు, సూచనలు అందజేశారు.

## కర్నాటి మృతికి మాజీ జడ్పీటిసి మాద సంతాపం

కట్టంగూర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన మాజీ సర్పంచి కర్నాటి లింగయ్య మృతిచెందడంతో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి సంతాపం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా లింగయ్య మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. మాద యాదగిరి వెంట మాజీ సర్పంచులు కొరివి యాదగిరి, పులిగిల్ల అంజయ్య, నాయకులు కనుకుల ధర్మారెడ్డి,గోశిక అంజన్‌కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి,బండారు కృష్ణ,మాద సైదులు, గాలి కృష్ణ తదితరులు ఉన్నారు.

## బైక్ ఢీకొని వృద్ధురాలి మృతి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ద్విచక్రవాహనం ఢీకొని జటావత్ కాంతి(61) అనే వృద్ధురాలు మృతి చెందింది. మిర్యాలగూడ రూరల్ హెడ్‌కానిస్టేబుల్ జానకీరాములు తెలిపిన వివరాలు ప్రకారం మిర్యాలగూడ మండలం జటావత్‌తండాకు చెందిన కాంతి కూలి పనులకు వెళ్లి నడుచుకుంటూ వస్తుండగా జాటావత్ నవీన్ ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. దీంతో ఆమెకు తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికితరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

డిండి, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



రుణమాఫీ కాని రైతులందరూ ఈరోజు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న నేపథ్యంలో డిండి బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి వందశాతం రుణమాఫీ చేస్తామని చెప్పి చాలా మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశాదన్నారు. అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, రైతులు అందరు ప్రజాభవన్ ముట్టడి కార్య క్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పాలనలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజా స్వామ్య హక్కులను పూర్తిగా అణచివేస్తున్నదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటా మని పేర్కొన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీనివాస్, బలుముల తిరుపతయ్య, గుర్రం సురేష్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ బాసీత్, పీర్ మహమ్మద్, మునగపాటి శ్రీను, బల్మూరి లక్ష్మయ్య, మహమ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం కల్యాణలక్ష్మి

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



**డిండి, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త** నిరుపేద కుటుంబాలపాలిట వరం కల్యాణలక్ష్మి పథకం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొ న్నారు. గురువారం మండలానికి చెందిన వారికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్నదే కా ంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, తహశీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శ్యామ్‌నాయక్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, లక్‌పతినాయక్, రాంసింగ్, కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

డిండి, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ వెల్లడించారు.ఈమేరకు ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం గురువారం ఉదయం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ఈమేరకు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి పోలీసులు తెలిపారు.

మునుగోడు వార్త



# జమిలి ఎన్నికల ఆమోదం సరైందికాదు

**చండూరు/గట్టుప్పల్,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):** జమిలి ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో టౌన్‌శాఖ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2026 నుంచి ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్‌లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.జమిలి ఎన్నిక పద్ధతి అనుకూలంకాదని ప్రతిపక్ష పార్టీలన్నీ చెబుతున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం,సిపిఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య, సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, మండల కమిటి సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం,కుకునూరు




నగేష్, నాయకులు ఖమ్మం రాములు,పెదగాని నర్సింహ,ముసుకు బుచ్చిరెడ్డి, నల్లవెల్లి భిక్షం,పసుపుల చెన్నయ్య, కె.నరసింహ, జ్ఞానేశ్వరి, ఉష, రాములమ్మ, అంశమ్మ,సావిత్రమ్మ, యాదమ్మ,లక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం గట్టుప్పల్ టౌన్‌శాఖ కార్యదర్శిగా కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఓటరు జాబితా సవరణపై సమావేశం

**మర్రిగూడ,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం రెండవ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటరు జాబితాను ఈ నెల 13న ప్రచురణ చేయడమైనందున,మర్రిగూడ మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఓటరు జాబితాపై మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించినట్లు ఎంపిడివో జిని మున్నయ్య తెలిపారు.ఈ సమావేశంలో ఓటరు సవరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మున్నయ్య మాట్లాడుతూ ప్రచురించిన ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21లోగా తెలియజేయాలని సూచించారు.సమావేశంలో పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో అవకతవకలు ఉన్నాయని, చనిపోయినవారి పేర్లు తొలగించా లేదని, ఒక్కరికే డబల్ ఓట్లు ఉన్నాయని ఎంపిడివో దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ,మాజీ సర్పంచ్ పాక నాగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలు గౌడ్,పగిళ్ల హరీష్,గిరి,విష్ణు,,తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మంత్రులు ఉన్నా సాగు నీరు సున్నా.....

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త** జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా సాగునీరు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందారని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగర్ నుండి గేట్ల మీదుగా వందల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున ఆన జిల్లాలోని ఆయకట్టుకు నీరు ఇవ్వలేకపోయరని అన్నారు.గత నెలలో రిపేరుకు వచ్చిన ఎంఆర్పీ లోని మోటారును ఇప్పటివరకు మరమ్మత్తు చేయలేకపోవడం పై వారి నిర్లక్ష్య వైఖరిని తప్పు బట్టారు.సాధారణంగా సీజన్ స్టార్టింగ్‌లోనే మరమ్మతులు పూర్తి చేసుకుని నీళ్ళు తోడడానికి సిద్ధం చేయాల్సి ఉంటుందనే కనీస అవగాహన లేదని అన్నారు.ఆగస్టు 31 వరకే మరమ్మతులు పూర్తి చేసి మోటారును నడిపిస్తామని చెప్పిన అధికారులు నేటి వరకు రిపేరింగ్ పూర్తి చేయకపోవడం శోచనీయమని అన్నారు.వారి నిర్లక్ష్యానికి ఏఎంఆర్పీ ఆయకట్టుకు ఇప్పటికే పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదు, గుర్రం పోడు మండలంలోని డి7 డిస్ట్రిబ్యూటర్ కింద 5000 ఎకరాలకు నీరు



అంతంగ మాత్రమే అందుతుంది, ఏఎంఆర్పీ డి37, డి39, డి40 కింద 20 శాతం భూములకు కూడా నీళ్ళు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పొలాలకు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఆయకట్టు రైతులు రోడ్డెక్కు తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని , మాడ్గుల పల్లి, తిప్పర్తి మండలాల్లోని రైతులకు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందని మంత్రులు పట్టించుకోకపోతే వారికి పూర్తి స్థాయిలో నీరు అందే వరకు రైతులకు మద్దతు నిస్తామని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,నాయకులు యానాల అశోక్ రెడ్డి, చిరుమర్తి యాదయ్య, దోసపాటి విష్ణుమూర్తి, మల్ల బాలకృష్ణ, కర్నాటి ఉపేందర్, బొక్క భూపాల్ రెడ్డి, బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, గంధమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### రాజకీయాల్లో సమున్నత స్థాన కల్పన తప్పనిసరి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** జిల్లాలోని పేద మధ్య తరగతి వైశ్యులు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల శేఖర్ గుప్తా అన్నారు.బుధవారం స్థానిక వాసవీ భవన్లో గత 11 రోజులుగా వివిధ రకాలుగా భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న విఘ్నవినాయకుడి దివ్య శోభాయాత్రలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు.అంతకుముందు ఆయన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన శేఖర్ గుప్తకు మండల , పట్టణ ఆర్యవైశ్య మహాసభ బాధ్యులు మరియు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా రంగంలో ఎల్లవేళలా ముందుండే ఆర్యవైశ్యులకు రాజకీయ పరంగా సమున్నత స్థానం కలి ్పంచేకు ప్రభుత ్వం సహకరించే విధంగా ప్రాతినిధ్యం వహిస్తానని ఆయన అన్నారు.గణేశుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలువాయి భాస్కర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, పసునూరి పాండురంగయ్య, పసునూరి దయాకర్, బండారు రాంబాబు, గంధం భాస్కర్, దోసపాటి కోటేష్, విష్ణుమూర్తి, వేణు, పసునూరి చంద్రశేఖర్, దేవరశెట్టి నారాయణ, పాల్వాయి ప్రసాద్, అర్థం శ్రీనివాసులు, కందగట్ల శ్రీనివాస్,పబ్బతి ప్రసాద్, అలంపల్లి కిషన్, బిల్లకంటి శ్రీకాంత్, మురారిశెట్టి హరీష్, బాశెట్టి శ్రీనివాస్,ప్రవీణ్,బండారు సందీప్, నల్లగొండ శ్రీనివాస్, నాగరాజు,ఇడుకుళ్ళ సంపత్,పసునూరి శ్రీనివాస్, మంచికంటి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, రమేష్ , మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జమిలి ఎన్నికలు హర్షనీయం

...కాసాల

**చండూరు,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):** దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జమిలి ఎన్నికల నిర్ణయం హర్షనీయం అని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి అన్నారు. దేశంలో నిత్యం ఏదో ఒక ఎన్నిక జరుగు తుండటంతో దేశాభివృద్ధి కుంటు పడటమే కాకుండా ,ఆటంకం ఏర్పడు తుందని అన్నారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ అభ్యున్నతికోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారని, నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తు తరాల బాగు కొరకు తీసుకుంటుందని దేశ మెజార్టీ ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మార్చవద్దు

..తేలుకుంట్ల చంద్రశేఖర్

**చండూరు,19సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మార్చే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలని గురువారం చండూరులో జరిగిన ఆర్యవైశ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ హెచ్చరించారు.దీనిపై ఆర్యవైశ్యు లందరూ ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారన్నారు.జరగబోయే మంత్రివర్గ సమావేశంలో విషయం తెలిసి ఆర్యవైశ్యులంతా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు,మండల అధ్యక్షులు ,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేవు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ నందున నిరసన తెలుపుతూ ధర్నాలో పాల్గొనడానికి ఛలో ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్యక్రమంలో పాల్గొంటారని భావించి అర్ధరాత్రి రెండు గంటల సమయంలో చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సంఘటనను నిరసిస్తూ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీలను తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడుకొరివిశంకర్, వివిధ ప్రజా ఉద్యమాల నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుని సిన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త విఘ్నవినాయకునికి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద నెలకొల్పబడిన వినాయకుని మండపంలో పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేగోని నర్సింహ్మ నాగమణి దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పుల్లెంల మహేశ్, సురిగి నాగరాజు, కొప్పు ప్రవీణ్, కల్లూరి నాగరాజు, పుల్లెంల వెంకట్, పాలకూరి రమేష్, పుల్లెంల సాయి, రాజిరెడ్డి, వడ్డేగోని నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):

గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని గురువారం నిర్వహించారు. పోషణమాసం ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణీలు, బాలింతలు 3 నుంచి 6 ఏండ్లు లోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పోషణమాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరించి అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ కలిగినటువంటి ఆకుకూరలు, పాలు, గ్రుడ్లు మొలకలు, మునగాకు రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, బెల్లం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం విల్ల రక్తహీనత లేకుండా



ఉంటారని దీంతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మేడి జానకమ్మ, పంచాయతీ కార్యదర్శి శారద, హెచ్ఎం కౌసల్య, మాజీ సర్పంచ్ యేళ్ళ ఇందిరమ్మ, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బలికే మాధవి, జిని, గుడిసె పద్మ, ఏఎన్ఎం స్వప్న, వివోఏ గుడిసె పద్మ, ఆశా కార్యకర్తలు నీరజ, లక్ష్మి, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులు నశించాలి : రాచకొండ గోపిగౌడ్

కేతేపల్లి, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):




ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వెంటనే వాటిని అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ప్రజల గొంతుకై పోరాటం చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజల హక్కులను కాలరాసే విధంగా బిజెపి నాయకులను కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తూ పోలీస్ స్టేషన్కు తరలించాలని భారతీయ జనతా పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిలిపివేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రాణాలకు తెగించి పోరాడుతామని ఈ ప్రభుత్వం ఎన్ని అరెస్టులు చేసినా ఎన్ని అరెస్టులు చేసినా ఎన్ని కేసులో పెట్టినా జైలుకు పంపిన ఉద్యమాలను ఆపేది లేదని అన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు, బియ్యం అందజేత

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి కార్యకర్త తిర్మలదాసు వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. గురువారం ఆగ్రామం లోని మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ. 5వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అదేవిధంగా ఆపార్టీ సీనియర్ నాయకులు రుద్రారపు లక్ష్మయ్య 50కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, మాజీ ఉపసర్పంచులు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి సాయిరాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క గణేష్ పార్టీ సీనియర్ నాయకుడు మామిళ్ళ దానయ్య, ఆవుల పెంటయ్య, బక్కతట్ల వెంకన్న, మహమ్మద్ జానీమియా, మహమూద్, వరికుప్పల ఎల్లయ్య, కొత్త వెంకటేష్, మెట్టు పరమేష్, కొత్త సురేష్, చొల్లేటి సతీష్, మెట్టునర్సింహా, పొలిమెర శంకర్, మహేష్, మామిళ్ళ నరేష్, శ్రీకాంత్, తిరందాసు నరేష్, తిర్మలదాసు శేఖర్, చిన్న నరేష్ గ్రామస్తులు మహ్మద్ దస్తగిరి, నాతి ఎట్టయ్య, కొత్త కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

## కూలీలు ఉపాది హామీ పనులకు హాజరయ్యేలా చూడాలి

ఏపివో వనం శ్రీలత



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరయ్యేలా చూడాలని ఏపివో వనం శ్రీలత పేర్కొ న్నారు. చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల, నేరడ, ఎలికట్టె, ఉరుమడ్ల, వెంబావి గ్రామాల్లోని మేట్లకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఉరుమడ్లలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై కొలతల ప్రకారం పని చేయిం చడం కోసం మేట్లకు అవగాహన కల్పించారు. కూలీలందరినీ పను లకు హాజరుపరిచి కొలతల ప్రకారం పని చేయించి, వారు పూర్తి వేతనం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలకు పని ప్రాంతాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి సిద్ధి వీరసోమయ్య, టెక్నికల్ అసిస్టెంట్ కల్లూరి వినోద్ కుమార్, ఝాన్సీ, సునీత, బ్రహ్మచారి, నేరడ , ఉరుమడ్ల ఫీల్డ్ అసిస్టెంట్ రాధ, మర్రి రమేష్,వివిధగ్రామాలకు చెందిన 40 మంది మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## పూలమాల వేసి నివాళులర్పించిన బడుగుల శ్రీనివాస్ యాదవ్

కేతేపల్లి, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):



భీమవరం గ్రామంలో మరణించినటువంటి సయ్యద్ ఫకీర్ పార్థివ దేహానికి మాజీ రాజ్యసభ సభ్యులు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పూలమాల వేసి నివాళు లర్పించారు. కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్, కేతేపల్లి టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిముట వెంకన్న యాదవ్, బడుగుల నాగేశ్వర్‌రావు, బంజారపు శ్రీరాములు సయ్యద్ కరీం, మాదాసు అంజయ్య, ఎర్రబోయిన నాగరాజు, చిమ్ముట రవి, కొరివి బాల, ఖమ్మం పార్టీ ఎల్లయ్య, రామగిరి శ్రీను, గుండెబోయిన చిన్న వీరయ్య, నెమ్మాది పవన్ చింత నాగేంద్రబాబు, నూకపంగ సాగర్ షేక్ షబ్బీర్ పాల్గొని నివాళులర్పించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిర్మలదాస్ వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణ సాయంగా పంపించిన రూ. 5వేల నగదు, బియ్యాన్ని ఆపార్టీ నాయకులు ఆవుల సుందర్ యాదవ్, మెట్టు వెంకటేశం, వలిగొండ సోమయ్య, మెట్టు నర్సింహ, వలిగొండ సత్యనారాయణ, దాసిర సైదులు, గంధం రాజ్ కుమార్, పాకాల నరేష్, రూపని గణేష్, మామిడి శంకరయ్య, కొత్త శేఖర్, తిర్మలదాస్ శేఖర్, వెంకన్న, పొలిమెర శంకర్, బాబు, పరమేష్, వడ్డేపల్లి నరేష్, దేశపాక మధు,మామిడి దిలీప్, అన్నెను కార్తీక్, వీరమల్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

## దోమలు పుట్టకుండా-కుట్టకుండా జాగ్రత్త పడాలి - దుర్గయ్య

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త

దోమలు పుట్టకుండా- దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించి కీటక జనిత వ్యాధుల బారిన పడకుండా ఉండాలని జిల్లా మలేరియా అధికారి



ఆర్.దుర్గయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు.గురువారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబా ఫైలే గురుకుల జూనియర్ కళాశాలలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.దోమల నియంత్రణ- దోమల వలన వ్యాపించు వ్యాధులపై అవగాహన కల్పించాలని ఇందుకు ముఖ్యంగా నిలువ నీరు ఉంచకూడదని, దోమల ఉత్పత్తిపై నియంత్రణ చేపట్టాలని విద్యార్థులకు తెలిపారు.అనంతరం కళాశాల భవనంలో ఇన్‌డోర్ స్ప్రేయింగ్ చేయించారు.కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా॥శ్రీహరి ఆదిత్య, కళాశాల ప్రిన్సిపల్ మదనాచారి, వైస్ ప్రిన్సిపల్ , ఆచార్యులు, సామాజిక ఆరోగ్య కార్యకర్త బడుగు శ్రీరాములు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై అవగాహన

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా ముసాయిదా ఓట్ల జాబితాలపై అవగాహన కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని రాకీయ పార్టీల



నాయకులతో స్థానిక ఎంపిడిఓ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎటువంటి సవరణలు ఉన్నా సరి చూసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునాయిదా ఓటర్ జాబితాపై ఈనెల 21 వరకు అభ్యంతరాలు తెలపాలి

**- ఎండివో సోమసుందర్‌రెడ్డి**

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ఈనెల 13న గ్రామ పంచాయితీలలో, మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించిన ముసాయిదా ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 వరకు తెలపాలని ఎండివో సోమసుందర్‌రెడ్డి కోరారు. ఆయన గురువారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతూ మండలంలో గతంలో 17 గ్రామ పంచాయితీలు ఉండగా నూతనంగా జానల్‌దిన్నె, లాల్ లక్ష్మీపురం గ్రామ పంచాయితీలు ఏర్పడగా మొత్తం 19 గ్రామ పంచాయితీలు, 168 వార్డులలో 21,805 ఓటర్లకు గాను పురుషులు 10,588, మహిళలు 11,217 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితాను పరిశీలించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని ఆయన సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చిన అభ్యంతరాలను సలహాలను, సూచనలను ఈనెల 26లోగా పరిష్కరించి ఈనెల 28న తుది జాబితాను గ్రామ పంచాయితీలలో, మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో పట్టణ ఓట్లు గ్రామాలలో, గ్రామాలలో ఓట్లు పట్టణంలో ప్రచురించారని కొంత మందివి రెండుచోట్ల నమోదు అయినట్లు మృతి చెందిన వారి ఓట్లు తొలగించాలని బిఆర్ఎస్ నాయకుడు అరిబండి సురేష్‌బాబు, పట్టణ సిపిఎం



కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిపిఎం నాయకులు నీలా రామ్మూర్తిలు సమావేశం దృష్టికి తెచ్చారు. రెవిన్యూ శాఖ పంపించిన నివేదిక ఆధారంగానే ఓటర్ జాబితా రూపొందించమని, డబుల్ ఓటర్లు, మృతి చెందిన వారి ఓటర్లు తొలగించాల్సింది రెవిన్యూ శాఖవారిదేనని ఎండివో పేర్కొనా న్నారు. ఈ సమావేశంలో ఎంపివో హరిసింగ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ధూళిపాల ధనుంజ యనాయుడు, అరిబండి సురేష్‌బాబు, సరికొప్పుల నాగేశ్వరరావు, రాపూర్ నవీన్‌కుమార్, కొదమగుండ్ల నగేష్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పత్తిపాటి విజయ్ కుమార్, ఇంజమూరి వెంకటయ్య, వాస పల్లయ్య, సిరికొండ శ్రీను, నీలా రామ్మూర్తి, జిలకర రామస్వామి, కర్రి సతీష్‌రెడ్డి, మాలోతు నాగునాయక్, తక్కెళ్ల నాగార్జున, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవలు, హారతులు, అభిషేకాలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అన్న ప్రసాదవితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులే సాయుధ పోరాట వారసులు

*మోతె,19సెప్టెంబర్,ప్రభాతవార్త:*



భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని, మతోన్మాదం,కార్పోరేట్ సంస్థల దాడులను ఎదుర్కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం రాత్రి మోతె మండలంలోని రాఘవపురం గ్రామంలో కే.శే.కోరిపెల్లి లింగయ్య డీలర్ జ్ఞాపకార్థం ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శౌర్య యాత్రలో భాగంగా నిర్వహించిన వీర తెలంగాణ వీధి నాటక ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆనాడు దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని బిజెపి ముస్లీంలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్ర భాష్యాలు చెప్తుందన్నారు.దీనిని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో ఎందరో వీరులు అశువులుబాసారన్నారు.వారంతా కులమతాలతో సంబంధం లేకుండా నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు.మతాలకు అతీతంగా జరిగిన పోరాటాన్ని బిజెపి స్వార్థ ప్రయోజనాలకోసం మతం రంగు పులుమితే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను ,పోరాటంలో పాల్గొన్నవారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,ఐద్వా,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలని ప్రారంభించిన కలెక్టర్

**- అంగన్‌వాడీలు తయారు చేసిన**

**పోషకాహారాల స్టాల్స్‌ను పరిశీలించిన కలెక్టర్**

*గరిడేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు, గర్భిణీలు పోషకాహారాలపై అవగాహన పెంచుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. గరిడేపల్లిలో గురువారం ఒకటవ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన జాతీయ పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతు



ఆరోగ్యవంతమైన భావి తరాలను తీర్చిదిద్దాలంటే చిన్నతనంలో అందించే పోషకాహారం ప్రధానమైనదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం పిల్లల్లో మేధో శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. పిల్లలు, మానసికంగా, శారీరకంగా బలంగా ఎదగాలంటే తల్లిదండ్రులు పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలన్నారు. గర్భిణీలు మంచి ఆహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యవంతంగా పుడుతారని తెలిపారు. ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తల సేవలను ఉపయోగించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించిన



పూర్వ,ప్రాథమిక విద్యా కార్యక్రమాలు, అనుబంధ పోషకాహారంపై తల్లిదండ్రులకు ఆయన వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. జాతీయ మాసోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన బతుకమ్మలు, ప్రదర్శనలు, పోషకాహారానికి సంబంధించిన పలు వంటకాల స్టాల్స్ ను ఆయన పరిశీలించి ఆయన ప్రత్యేకంగా అంగన్‌వాడీ అధికారులను, కార్యకర్తలను ఆయాలను అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతు వేతనాలు సరిగ్గా అందుతున్నాయాలేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని చిన్నారులను పాఠశాలలకు పంపే సమయానికి మంచి ఆరోగ్యవంతునిగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే పోషకాహారాల వివరాలను, పిల్లలకు అందించిన వివరాలను నమోదు చేయాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చిన సమయంలో సంబంధిత రికార్డులను పరిశీలిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, ఎంపిడివో సరోజ, సిడిపివో వెంకటలక్ష్మి, వైద్యాధికారి నరేష్, మండల విద్యాధికారి చత్రునాయక్, గరిడేపల్లి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేవతి, కెవికె శాస్త్రవేత్త సుగంధి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజేష్, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పంప్‌హౌస్ పరిశీలన

*మోతె,19సెప్టెంబర్,ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని కొత్తగూడెం గ్రామంలోలిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ పూర్తిగా వరదలో ఇసుక మేటలతో మునిగిపోవడంతో గురువారం ఇరిగేషన్ అధికారులు పంప్‌హౌస్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏమేమి నష్టం జరిగిందో అంచనా వేసి ఉన్నతాధికారులకు పంపుతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్,ఏశ లింగయ్య, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండాగే**

*ప్రభాతవార్త*

*బొమ్మలరామారం:*



సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండాగే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న పేషంట్ వివరాలు రికార్డులను సరైన మందుల స్టాకును ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రసవాలను ఎక్కువగా ఆసుపత్రిలో చేసే విధంగా క్రింది స్థాయిలో పనిచేసే అత్యధిక ప్రసవాలను ఆరోగ్య కేంద్రంలో చేసే విధంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి వైద్య సేవ అందించాలని అన్నారు. చికెన్ గునియా డెంగ్యూ వివిధ రకాల జ్వరాలు వస్తున్నాయని, వాటిపట్ల



అప్రమత్తంగా ఉండాలని, తగిన మందులు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను సందర్శించి 2 లక్షల వరకు రుణమాఫీ పొందిన రైతులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, అగ్రికల్చర్ ఆఫీసర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సురేష్ కుమార్ ఉన్నారు.

## ఓటరు జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం

*మోతె,19సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబందించి ముసాయిదా ఓటరు జాబితాను ఈ నెల 13న ప్రచురించినందున రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు మండల స్థాయిలోని వివిధ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రతినిధులకు గ్రామపంచాయతీలవారిగా ప్రచురించిన జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21లోపు తెలియజేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజి జెడ్పీటిసి పి.పుల్లారావు, టిడిపి మండల అధ్యక్షుడు దోసపాటి రాములు, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు కోట మధుసూదన్ రెడ్డి,పులి ఈదయ్య,గుండ్ల లక్ష్మారెడ్డి, అశోక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మిత్రలకు కనీస వేతనం ఇవ్వాలి

## -ప్రజలు, ప్రజాసంఘాలు మద్దతు తెలిపి సమ్మెను జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*

ఆరోగ్య మిత్రులను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా గుర్తించాలని, జిఓ 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా ఆరోగ్య మిత్రలు సమ్మె శిబిరంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. 2007 సంవత్సరం నుండి నేటికి గత 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలు ఆరోగ్య శ్రీ సేవలు ప్రజలకు అందిస్తూ సేవలు చేస్తున్నారని, కానీ నేటికి వారి వేతనం 13 వేలు దాటలేదని అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టు పద్ధతిలో జిఓ 60 ప్రకారం కనీస వేతనం 22,750 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మెకు ప్రజలు, ప్రజా సంఘాలు మద్దతు తెలిపి



సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్రల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీసాల మహేష్, మొగులుగానీ కాటమయ్య, కోశాధికారి సబిత, యూనియన్ జిల్లా నాయకులు మహేందర్, బాలయ్య, సుమ, ఇందిరమ్మ, జ్యోతి, శ్రీను, శారద తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చుతా

## -ఎమ్మెల్యే కుంభం

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చుతానని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణంలోని 8,9,10 వార్డుల్లో పర్యటించి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ.. ఆసుపత్రికి గతంలో మా కుటుంబం స్థలాన్ని కేటాయించారు, ఆ స్థలం కొంత కబ్జాలకు గురైయింది. అధికారులు కబ్జాలకకు గురైన స్థలాన్ని సేకరించి ఆసుపత్రికి కేటాయించాలని స్థలం కేటాయించిన వెంటనే పాత భవనాన్ని కూల్చి కొత్త భవనం నిర్మించి 30 పడకల ఆసుపత్రికి మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారని, అందుకు ముందుగా సుమారు 2 ఎకరాల స్థలం చుట్టూ ప్రహరీ నిర్మిస్థానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో స్పొర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రాథమిక ఉన్నత పాఠశాల చుట్టు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టి విద్యార్థులు సురక్షింగా ఉండేటట్లు



చేస్తానన్నారు. విద్యావంతులైన యువత లైబ్రరీలో ప్రీపేర్ అవుతున్నందున లైబ్రరీలో మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామాలలోని సమస్యలను స్థానికులు అధికారులు గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక నుంచి సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలని సమస్యలను గుర్తించి పరిష్కర మార్గం కోసం ఆదేశాలు జారీ చేశారని,

# జెమిలి ఎన్నికల విధానం సాధ్యం కాదు వ్యతిరేకించాలి

## -సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఉన్నత స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశ ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని దీనిని అందరే వ్యతిరేకించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య భవనంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి జహంగీర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుందని, దానిలో భాగంగానే జమిలి ఎన్నికల విధానం అని వారు అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి,



కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, సిర్పంగి స్వామి, జల్లెల పెంటయ్య, ఎండి పాషా, బండారు నరసింహ, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకులతో ఓటర్ లిస్ట్ సవరణపై సమీక్ష సమావేశం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ సవరణ కొరకు మండల అఖిలపక్ష నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి అఖిలపక్ష నాయకులతో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, సోమోల వెంకటేష్, నరేందర్, రమేష్, గిద్దె కరుణాకర్, ఐలేష్ యాదవ్, జక్కుల వెంకటేష్, పోతరాజు జహంగీర్, గడ్డమీది నరసింహ, సిల్వర్ దుర్గయ్య, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ జే.వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాలాద్ ఉన్ నబీ వేడుకలు

## -ప్రవక్త సూచించినట్లు శాంతియుతంగా మతాలకతీతంగా నడుచుకుందాం

## -ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*



పట్టణంలోని స్థానిక జలీల్ పుర మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని జలీల్ పుర మజీద్ నుండి సమద్ చౌరస్తా, కుమ్మరి వాడ, నల్గొండ రోడ్డు మీదుగా మతపరమైన గీతాలపన చేస్తూ జెండాలతో జలీల్ పురా మసీదు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతితోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని ప్రవక్త సూత్రాలను అందించారని, ప్రతి పౌరుడు మహమ్మద్ ప్రవక్త నేర్పిన బాటలో మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, కృపాలక సంఘం చైర్మన్ పోతాంశెట్టి వెంకటేష్, ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కాజాం అహ్మద్, గప్పూర్ చౌదరి, ముస్తఫా ఖాద్రి, అమరీరుద్దీన్, షకీల్, అజీముద్దీన్, సలాహా ఉద్దీన్, వాలీబాబా, సుజావుదిన్, రహీముద్దిన్, సాథక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ మండలంలో క్రీడాకారుల సౌకర్యార్థం మినీ స్టేడియంని ఏర్పాటు చేయాలని కోరుతూ మన టీం యూత్ సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి మినీ స్టేడియం ఏర్పాటు చేసినట్లయితే మరింత మెరుగ్గా రాణించే అవకాశం ఉంటుందని, వారు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అవకాశాలు పొంది వీలుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి స్పందిస్తూ మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మన టీం సభ్యులు గరిసె రవి, బత్తిని సైదులు, గంగాపురం సతీష్, డోగిపర్తి సంతోష్, బత్తిని వరుణ్, బల్గూరి నరేష్ రెడ్డి, గజ్జల అమరేందర్, బొమ్మగాని మహేష్, బత్తిని నగేష్, మన్నెం ప్రకాష్, బుగ్గ ఉదయ్, బత్తిని అరుణ్, దంతూరి అరుణ్, కుందారపు శివ, గుండాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

## -యువత మోదీ అడుగుజాడల్లో నడవాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో మోదీ పుట్టినరోజు సందర్భంగా సేవా మహాయజ్ఞంలో భాగంగా గురువారం ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యధిక ఆదరణ కలిగిన నాయకుడని, ప్రపంచంలో భారత్‌ను విశ్వగురువుగా నిలపడానికి నిర్విరామంగా కృషి చేస్తున్న మహా మనిషిని అన్నారు. విద్యార్థులు యువకులు దేశభక్తులై జాతీయవాధాన్ని పెంచుకొని దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి నాయకుని అడుగుజాడలో నడవాలన్నారు. దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి, సేవా మహాయజ్ఞ జిల్లా కోకన్వీనర్లు బట్టు క్రాంతి, కుక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఊట్కూరి అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బీజేపీ నాయకులు, కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంగం డైరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి : సుజాతబాలునాయక్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ శివారు వద్ద గల శ్రీనివాస్‌నగర్‌లో నిర్మిస్తున్న సంగం పాల శీతలీకరణ కేంద్ర నిర్మాణ పనులనువెంటనే నిలిపివేయాలని శ్రీనివాస్‌నగర్ మాజీ ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్ అన్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర కాలుష్య నియంత్రణమండలి కార్యదర్శి గుగులోతు రవికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఇక్కడ 5వేల లీటర్ల సామర్థ్యం గల నిర్మించినశ్రీ వెంకటేశ్వర డైరీ స్థానంలో నూతన యాజమాన్యం తప్పుడు సమాచారంతో 2లక్షల 50వేల లీటర్ల సామర్థ్యం గల సంగం డైరీని ఏర్పాటు చేయడంశోచనీయమన్నారు. ప్రస్తుతం డైరీ ఏర్పాటు చేస్తున్న 500 మీటర్ల పరిధిలో పరిసర ప్రాంతాల్లో సమీప గ్రామాలలోని జనావాసాలతో పాటు, డ్రీమ్‌సిటీ, విద్యాసంస్థలున్నాయని, డైరీ నిర్వహణలో భాగంగా పాల నిల్వల వాడే రసాయనిక వ్యర్థ పదార్థాల వల్ల వెదజల్లే విషవాయువు ద్వారా కాలుష్యం వలన ప్రజలు తీవ్రమైన రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం డైరీ పరిశ్రమల రంగ కాలుష్య సూచి ప్రకారం 60శాతం దాటిందని, ఇది అత్యంత ప్రమాదకర రసాయన వ్యర్థాల వినియోగ పరిశ్రమగా గుర్తించారన్నారు. డైరీలో వినియోగించే రసాయన వ్యర్థాల వినియోగం వల్ల జల, వాయు కాలుష్యంతో పాటు పంటలకు మానవాళికి తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున డైరీ నిర్మాణ అనుమతులనుపరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట సుధీర్, శ్రీరామనారాయణలున్నారు.



# అభ్యంతరాలుంటే అధారాలతో సమాచారమివ్వండి

**-మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రెండవ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. గురువారంస్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమీషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 13న ప్రకటించి ఫోటోతో కూడిన వార్డుల వారి (ఒకే కుటుంబం ఒకే వార్డులోఉండే విధంగా) అయా గ్రామపంచాయతీలలో ప్రదర్శించిన ఓటర్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు 21 వరకు అవకాశముందని, అభ్యంతరాలుంటేఆధారాలతో సంబంధిత పంచాయతీ కార్యదర్శి అందజేయాలన్నారు. ఈనెల 26న జిల్లా పంచాయతీ అధికారి క్లీయర్ చేసి ఈనెల 28న తుది జాబితాలో ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు రవినాయక్‌నాయక్ తదితరులుపాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

# బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సరైందికాదు

**-మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి**

మిర్యాలగూడ, డిసెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)



రైతు రుణమాఫీ అమలు కోరుతూ ప్రజాభవన్ ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. అక్రమ అరెస్టులునిర్బంధాలతో ప్రజాస్వామ్యం నడవదని, అంక్షలు లేకుండా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, వానకాలంవరి నాట్లు పూర్తిస్థాయిలో అయినప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్క రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని, రైతులకు పెట్టుబడి రూపంలోపనికొచ్చే రైతు బంధు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థాయికి ఎదగాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)



క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ అన్నారు. గురువారం స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలస్థాయి క్రీడలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్‌గేమ్స్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభకనబర్చి జాతీయస్థాయికి ఎదగాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయన్నారు. బాలుర అండర్-14, 17 ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా అథ్లెటిక్స్ బాలికలకు అండర్-14, 17 క్రీడలు ఈనెల 20న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసచారి, వరప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, పిఇటిలు వెంకటరత్నం, సైదులు, శోభారాణి, వెంకటయ్య, వినోద్, అరుణ, ఇందిరా, సావిత్రి, శోభన్, రిటైర్డ్ పిఇటి మోహన్, మట్టారెడ్డి, పంగా వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

# అర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)



తెలంగాణ విద్యుత్ సంస్థల్లో అర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కు వినతిపత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిఎమ్మెల్యే బిఎల్ఆర్ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసిల అర్టిజన్ నాయకులు ఎం.ఆనంద్,కె.రవీందర్‌రెడ్డి, కె.శివకుమార్, పి.కృష్ణ, వల్లంభట్ల మధుబాబు, చంద్రయ్య, ఎస్.రాము, వీరయ్య, కిరణ్, ఇక్బాల్, మనోజ్, శేఖర్, అశోక్‌రెడ్డి, పాషా, శ్రీను, లక్ష్మణ్, గాలిబ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి

మోతె,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):

క్రీడలు మానసిక శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 21న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మామిళ్లగూడెంలో బాలురు,బాలికలకు కబడ్డీ,కోకో,వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి జెడ్పీహెచ్‌నుండి 14 నుండి 17 సంవత్సరాల బాలబాలికలు పాల్గొనే విధంగా ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,రేణుక కోటి,నాగేశ్వర్‌రావు, మల్లేశ్వరి,నాగమణి,పాల్గొన్నారు.

# అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో సమాచారమివ్వండి

త్రిపురారం,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేకు రెండవ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఇన్చార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 13న మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో గల 270 వార్డులకు ప్రకటించిన ఫోటోతో కూడిన వార్డులవారిగా ( ఒకే కుటుంబం ఒకేవార్డులో ఉండేవిదంగా ) ఆయా గ్రామ గ్రామ పంచాయతీలలో ప్రదర్శించిన ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు 21 వరకు అవకాశం ఉందని,అభ్యంతరాలను ఆధారాలతో సంబందిత పంచాయతీ కార్యదర్శికి అందజేయాలన్నారు. వాటిని పరిశీలించి ఈ నెల 26న జిల్లా పంచాయతీ అధికారి క్లియర్ చేసి 28న తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దైద శీను, బిజెపి మండల కన్వీనర్ పొనుగోటి హరీష్,వెంకట్‌రెడ్డి,అనంతరెడ్డి,కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్‌రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది

## మాజి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

నూతనకల్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:

కాంగ్రెస్ వచ్చింది,కరెంటు పోయిందని , ప్రజలు మార్పురావాలని కోరుకుంటున్నారు కానీ , వారు కోరకుంటున్న మార్పు ఇదికాదని తుంగతుర్తి మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు .గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి గ్రామశాఖ అధ్యక్షుడు లింగమల్లయ్యను వారి నివాసంలో పరామర్శిస్తుండగా, అదే సమయంలో కరెంటు పోయింది.కాగా ఒక్క క్షణం కూడా కరెంటు పోవడంలేదని మీడియా ముందు స్టేట్‌మెంట్లు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ,బట్టి విక్రమార్క మాటలు ఉసిరికాయ ముక్కలుగా ఉన్నాయని విమర్శించారు.కనీసం(1912) కరెంటు టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసినా ఎలాంటి స్పందన లేదని అన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేల సమావేశాల్లో కరెంటు ఎలా పోతుందని మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తే దానికి తొండలు,బల్లులు కారణమని చెబుతున్న కాంగ్రెస్ నాయకుల మాటలు విన్న ప్రజలు నవ్వుతున్నారని అన్నారు.చేతగాని వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందికానీ ఏ



ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేకపోతుందని అన్నారు.ప్రజలు అతి త్వరలోనే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్,నాయకలు నర్సింగ్ నాయక్ చూడి లింగారెడ్డి,.జక్కి పరమేష్,గాడుదుల లింగరాజు, రేసు వెంకటేశ్వర్లు, కొచ్చర్ల బాబు,బత్తుల విద్యాసాగర్, ఉప్పల వీరు యాదవ్,వీరమల్ల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరపై అఖిలపక్ష సమావేశం

పెన్‌పహాడ్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబందించి ముసాయిదా ఓటరు జాబితా ఈ నెల ప్రచురణ చేసినందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల స్థాయిలో అన్ని పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు,ఇన్చార్జ్ తహసీల్దార్ లాలు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రతినిధులకు గ్రామపంచాయతీవారిగా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21లోగా తెలియజేయాలని సూచించారు.స్వీకరించిన అభ్యంతరాలను ఈ నెల 26లోగా పరిష్కరించి 28న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపివో సంజీవయ్య, వివిద పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, బిఎస్పీ మండల అధ్యక్షులు బిపంగి నాగరాజు,సిపిఎం పార్టీ



మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు దొంగరి యుగందర్, తెజస బి.గోపి , బిజెపి మండల అధ్యక్షులు పోకల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:



దాతలు అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో నకిరేకంటి రవి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ కం మెటీరియల్ ,స్కాలర్‌షిప్ స్టడీ మెటీరియల్‌ను దాత టిపియుఎస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి 9 మంది విద్యార్థులకు ఉచితంగా అందించగా, వాటిని ఎంఈవో చేతులమీదుగా విద్యార్థులకు పంపిణి చేసి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పథకం ద్వారా 8వ తరగతినుండి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో కేంద్రం ప్రభుత్వం అందించడం జరుగుతుందని , ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుల బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యం ఖూని

త్రిపురారం,19సెప్టెంబర్,ప్రభాతవార్త:



ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతి పక్షాల గొంతు నొక్కేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే అక్రమ అరెస్టులని ఏఎంసి మాజి చైర్మన్ కామర్ల జానయ్య అన్నారు.రైతులందరికి బేషరతుగా రుణమాఫీ చేయాలని ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజాభవన్ ముట్టడికి వెళుతున్న నాయకులను గృహ నిర్భంధం చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు అనంతరం వారిని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.2లక్షల రుణమాఫీ అందరికీ వర్తింపచేయడంతోపాటు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా ఇప్పటి వరకు అందించకపోవడం శోచనీయం అన్నారు.అరెస్టు అయినవారిలో సిపిఎం మండల కార్యదర్శి దైద శీను,జంగిలి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## బీమా సౌకర్యాన్ని తక్షణమే నమోదు చేయాలి

మోతె,19సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల బీమా సౌకర్యాన్ని తక్షణమే నమోదు చేయాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపిడివో ఆంజనేయులుకు మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు పది లక్షల బీమా సౌకర్యం కల్పించడం చాలా సంతోషకరమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,బకాయి వేతనాలు విడుదల చేయాలని అనా న్నరు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవి చంద్ర,మండల ఉపాధ్యక్షులు




పొడపండి లక్ష్మీనారాయణ, అయితగాని పరుశురాములు,వీరారెడ్డి,గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## సమగ్ర బిసి కుల గణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

నూతనకల్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:



గడిచిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి కామారెడ్డిలో చేసిన డిక్లరేషన్‌ను అమలు చేయాలని,బిసి కుల జనగణన వెంటనే చేయాలని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బిసిలకు ఇచ్చిన హామీలు అమలు ఆయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని ఆగ్రహం వ్యక్తంచేశారు.బిసిల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలని,బిసిలకు చట్టసభల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలన్నారు.75 సంవత్సరాలుగా బిసిలను వెనక్కి నెట్టి ఎన్నికల సమయంలో మాయమాటలతో ఓట్లు దండుకొని అన్ని రంగాలలో బిసిలను అణచివేస్తున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.ఇకనైనా బిసిలు మేలుకోవాలని రావాల్సిన హక్కులకోసం పోరాడాలని ,ఐక్యంగా ముందుకుసాగాలని రామ్మూర్తి గౌడ్ అన్నారు.వెంటనే బిసిలకు కుల జనగణన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లింగయ్య,ప్రధాన కార్యదర్శి పసుల అశోక్, జిల్లా సాంస్కృతిక విభాగం సెక్రటరీ గుర్రం యాదగిరిగౌడ్, లింగాల మల్లేష్, ఆంజనేయులు,శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అవగాహన సదస్సు

నూతనకల్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం రూపొందించిన ఓటరు జాబితా ముసాయిదాపై గురువారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సునీత మాట్లాడుతూ ఓటరు జాబితాను పరిశీలించి తగిన సలహాలు ,సూచనలు ఇవ్వడంతోపాటు తప్పొప్పులను పరిశీలించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మద్ది సంజీవరెడ్డి,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్,19సెప్టెంబర్,ప్రభాతవార్త:

దాతలు అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో నకిరేకంటి రవి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ కం మెటీరియల్ ,స్కాలర్‌షిప్ స్టడీ మెటీరియల్‌ను దాత టిపియుఎస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి 9 మంది విద్యార్థులకు ఉచితంగా అందించగా, వాటిని ఎంఈవో చేతులమీదుగా విద్యార్థులకు పంపిణి చేసి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పథకం ద్వారా 8వ తరగతినుండి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో కేంద్రం ప్రభుత్వం అందించడం జరుగుతుందని ,మంచిగా చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుల బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భువనగిరి ఖిల్లాను సందర్శించిన అధికారుల బృందం

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి భువనగిరి కిల్లాను రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎం.ఉపేందర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎల్ అండ్ టీ ప్రాజెక్టు పీడీఎం సుమతి, రోపు వే యొక్క టెక్నికల్ టీం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొని భోనగిరి జిల్లాలో రోప్ వే నిర్మాణానికి సంబంధించి రైతులతో కూడా మాట్లాడారు. చిన్న చిన్న మార్పులు అలైన్మెంట్‌లో ఉన్నట్లుగా గుర్తించి లైన్ అలైన్మెంట్ కూడా నిర్ధారించి సర్వే చేయించారు. సర్వేలో వచ్చిన తుది నివేదికను అనుసరించి రైతులతో పూర్తిగా మాట్లాడి వారికి తగిన పరిష్కారం కూడా చూపిస్తానని మేనేజింగ్ డైరెక్టర్ పేర్కొన్నారు.



సాధ్యమైనంత త్వరలోనే నిర్మాణం పనులను కేంద్ర పంపించడం జరుగుతుందని, తొందర్లో కూడా నిర్మాణ పనులు చేపడతామన్నారు.

## విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ చేయూత

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో(హాస్టల్) విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ద్వారా పంపించిన 50 బెడ్లను ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్, మాజీ జెడ్పిటీసీ గంగాపురం మల్లేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల్ద రామకృష్ణ, బాల్ద సిద్ధులు, భూమండ్ల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ రెడ్డి, ఆలేరు బుగ్గ మహేష్, బుగ్గ



కొమురయ్య, కొల్లూరు యాదగిరి, లోడే మల్లేష్, భూమండ్ల ఇస్తారి, బాల్ద శ్రీశైలం, వడ్డేబోయిన జహంగీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, ప్రతికంఠం గౌతం రాజ్, పేరబోయిన కార్తీక్, గవ్వల సిద్ధులు, బాల్ద సిద్ధులు, భూమండ్ల ఉమేష్, బోళ్ల నరసింహ, జివిలికపల్లి నరసింహ, మేకల రాజు, తూర్పాటి నరసింహులు, తూర్పాటి స్వాములు, తూర్పాటి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి వెలుగు

గుండాల ప్రభాతవార్త:



ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి వెలుగు అని, ఇల్లాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇంటిలోనే వ్యక్తులు అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ మోత్కూర్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్ యాక్ పాషా బేగం అన్నారు. ఆమె గురువారం గుండాల మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య సభ్యులు అంగన్వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెప్టెంబర్ మాసంలో అన్ని రకాల కూరగాయల పంటలు, వివిధ రకాల పండ్లు చేతికి వచ్చే సమయమని, కూరగాయలు అధిక మోతాదులో తినాలన్నారు. కూరగాయల్లో చాలా రకాల విటమిన్లు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువ మోతాదుల్లో తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతల పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే సుఖ ప్రసవాలు జరుగుతాయని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉటేనే సుఖ ప్రసవాలు జరుగుతాయని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రోగాలు దరి చేరవని, ఎదుగుదల సక్రమంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు భోజనానికి ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఏపీఎం అంజయ్య మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు కుటుంబాలలో గల వివిధ కారణాలతో ఆహార సమతుల్యం లోపించడంతో 90 శాతం శాస్త్ర చికిత్సల ద్వారానే కాన్పులు జరుగుతున్నాయని, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే సుఖప్రసవాలు జరుగుతాయని ఆసుపత్రిలో వెచ్చించే ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు భాస్కర్, కొంరయ్య, బాలనారాయణ, గీత, మండల సమాఖ్యా అధ్యక్షురాలు సంతోష, ఉపాధ్యక్షురాలు యాదమ్మ, సహాయ కార్యదర్శి స్వప్న, కోషాధికారి మాధవి, అంగన్వాడీ టీచర్లు సునీత, రాణి, లక్ష్మీ, వివిధ గ్రామాల సంఘ బంధం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి బోరు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలో త్రాగునీటి అవసరాల కోసం గ్రామ సమీపంలోని రామసముద్రం చెరువు వద్ద బోరు పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గ్రామానికి తాగునీరు అందించే బోరు గ్రామాన్ని సిరిపోను అందించకపోవడంతో గ్రామస్తులు కోరిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి తాగునీటి అవసరాల కోసం పశు వైద్యశాల వద్ద ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుండి నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, ఏలూరు రామ్ రెడ్డి, ఇమ్మడి దశరథ, కోడపర్తి భాస్కర్, పొడిశెట్టి వెంకన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయి

ఆలేరు ప్రభాతవార్త:



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 14 మంది బాలురు, 17 మంది బాలికలకు క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులు యువతరం టెక్నాలజీ దూసుకెళుతున్న తరుణంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య, గడసంతల మధుసూదన్, మదని జోసెఫ్, గడసంతల భాస్కర్, సందీప్, శివ, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి

వార్త

## జగన్మోహన్ ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సి.జగన్మోహన్ ప్రసాద్‌ను గురువారం ఆలేరు ప్రభుత్వ ఐటిఐ, భువనగిరి ఉద్యోగస్తులు వై.బాబు, ఏ.శ్రీనివాసులు, ఎస్.ప్రవీణ్‌కుమార్, ఆరుట్ల సుకృత్, పుప్పాల రాజకుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కండ్లు బహుకరణ

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్ పేటలో దుర్గామాత ఆలయంలో ఇటీవల దొంగతనానికి గురి కావడంతో విషయాన్ని తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పల్లె మహేష్ గౌడ్, వార్త రిపోర్టర్ కుళ్ల సిద్ధులు నూతన కండ్లను బహుకరణ చేశారు. అనంతరం గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ కుండే సంపత్, పి.సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, కోట శ్రీనివాస్, మహిళలు పల్లె మల్లమ్మ, కోట జానకమ్మ, అంకిరెడ్డి గౌరమ్మ, వస్పరి పద్మ, విజయ, కుండే మోక్షిక, రేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

మోటకొండూరు ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష రాయబోవుచున్న 8వ తరగతి



విద్యార్థులకు రూ.5వేలు విలువ గల పుస్తకాలు ఆనంతుల పాండు రంగారెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసరి తిరుమల రెడ్డి, బాల్దా నర్సింహులు, ఆలేటి నాగరాజు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజగోపాలల్, బైరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆచంట భాగ్యశ్రీ, అండాలు, మంచాల భవాని, సుధారాణి, రాజశేఖర్ రెడ్డి, గండమల్ల విశ్వరూపం, నాతి మల్లేష్, ఉమారాణి, రేణుకలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల అరెస్టు

గుండాల ప్రభాతవార్త:



రుణమాఫీ జరగని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ప్రజా భవన్ ముట్టడికి పిలుపుని వ్వడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను, పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ మందడి రామకృష్ణ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అట్లా రంజిత్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ జటంగి రాజు యాదవ్, యూత్ నాయకులు నాగెల్లి రమేష్ గౌడ్, ఎండి.ఉస్మాన్, ఆవుల శివ తదితరులను అరెస్ట్ చేశారు.

# ఘనంగా కనక దుర్గమ్మ (ముత్యాలమ్మ) జాతర

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే గ్రామ దేవతల మూడవరోజు జాతర సందర్భంగా కనకదుర్గ అమ్మవారి జాతర గురువారం అంగ రంగ వైభవంగా భారీ స్థాయిలో భక్తులు పాల్గొనగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు ఆధ్వర్యంలోపూజారులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి పంచామృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. జాతర కార్యక్రమంలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచే పాల్గొని దుర్గమ్మను దర్శించుకొని పూజ కార్య క్రమాలు నిర్వహించారు. అలాగే ప్రతి ఏడు



మాదిరిగా ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో ప్రభలను రంగు రంగుల కాగితాలతో, చీరెలతో, పూలతో అలంకరించి గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి పూజలు చేశారు. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి ఘర్షణలు జరగకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర ్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే సహించేది లేదు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీ కుటుంబ వారసుడు, కాంగ్రెస్ జాతీయ నాయకుడు, ఎంపి రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెపుతామని టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్‌పాషా అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీని చంపిన గాడ్సే వారసుడు రాహుల్ గాంధీని విమరి ్శంచడం సరికాదన్నారు. ప్రజాస్వామ్య ం మీద, రాజ్యాంగం మీద విలువలు లేని బిజెపి, కేంద్ర మంత్రులు, శివసేన ఏక్‌నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యేలు స్థాయిని మరిచి తీవ్రవాద విమర్శలు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీకి లభిస్తున్న ఆదరణను తట్టుకోలేక అనవసరమైన విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అరి ్పంచారని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని విమర్శించడం అర్థరహితమన్నారు. అలాంటి వారిపై ప్రధాని, ఇతర జాతీయ నేతలు చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## వర్షం వల్ల నష్టపోయిన గృహాల పరిశీలన

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లు కూలి, శిథిలావస్థకు చేరిన గృహాలను మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోపరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక టీంగా ఏర్పడిన అధికారుల బృందం పురపాలక సంఘం పరిధిలో వరదల వల్ల నష ్టపోయిన బాధితుల ఇండ్లనుపరిశీలించి నివేదిక అధికారులకు అందజేయనున్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ అసిస్టెంట్ మట్టయ ్య, సంపత్, ఇరిగేషన్ డిప్యూటి ఈఈ పి.రమేష్, పట్టణ ప్రణాళిక అధికారి కె.శివ, మున్సిపల్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ నరసింహారావు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జై నరసింహారావు కోరారు. ఆయన గురువారం నేరేడుచర్లలోని అంజలి స్కూల్‌లో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటి ఆధ్వ ర్యంలో ప్రైవేట్ విద్యా సంస్థలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రత్యేక సన్మానం కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున ్నఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ సనా ్మనం చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా రిజర్వేషన్లు కలి ్పంచాలని కోరారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని తెలిపారు.

## ఉపాధ్యాయ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ నరసింహారావు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జై నరసింహారావు కోరారు. ఆయన గురువారం నేరేడుచర్లలోని అంజలి స్కూల్‌లో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటి ఆధ్వ ర్యంలో ప్రైవేట్ విద్యా సంస్థలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రత్యేక సన్మానం కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున ్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ సనా ్మనం చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా రిజర్వేషన్లు కలి ్పంచాలని కోరారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజలిస్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి, ఉపాధ్యాయులు జానకిరాములు, నాగమణి, టిపిటిఎల్ జిల్లా నాయకులు మామిడిజానకిరాములు, ఉపేంద్రచారి, గోవర్ధన్‌రావు, జనార్ధన్, నాగరాజు, నాగలక్ష్మి, సుజిత, సత్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు పెట్టుబడి సాయం ప్రభుత్వం వెంటనే అందించాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు పెట్టుబడి సాయం వెంటనే అందజేయాలని నేరేడుచర్ల సిపిఎం పార్టీ మండల కార ్యదర్శి సిరికొండ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పత్తేపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వానాకాలం పంటకాలం సగం రోజులు దాటిన నేటికి రైతు పెట్టుబడి సహాయం అందించడంలో విఫలమయ్యారని అన్నారు. ఫతేపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామసభలో మడుపు దేవయ్య రెండవసారి శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు మచ్చ సోమయ్య, పార్టీ నాయకులు ఆరె వెంకటయ్య, పెద్దపంగ సామ్యేలు, పెద్దపంగ వెంకటయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి

### - బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

### - అక్రమ అరెస్టులు సరికాదు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

రుణం పొందిన రైతులందరికీ రుణమాఫీ వరి ్తంపజేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, సయ్యద్ అబ్దుల్ నబీలు అన్నారు. గురువారం బిఆర్ఎస్, రైతులను అరెస్ట్ చేసి హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచిన సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని కోరుతూబిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన హైద్రాబాద్ ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసపూరిత హామీ లతో ఇబ్బందులు పెడుతుందని అనా ్నరు. రుణమాఫీ అందరికీ చేసామని గొప ్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవంగా సగం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. రేషన్ కార్డులు లేని రైతులకు రూ.20 వేల రుణమాఫీ కూడా జరగలేదని విమర్శించారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలుచేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు అన్నెం కొండారెడ్డి, షేక్ అలీ, నందిరెడ్డి సైదిరెడ్డి, మాద్గుల పరుశురామ్, వీరమల్ల సుందరయ్య, కర్నాటి శ్రీనివాసరెడ్డి, సామల బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండలస్థాయి పాఠశాలల క్రీడలు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

రెండు రోజులుగా హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ మైదానంలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల అండర్ -14 అండ్ 17 బాల బాలికల క్రీ డలు గురువారం ముగిసాయి. ఈ ఆటల పోటీల్లో మొదటి రోజు 450 మంది, 2వరోజు 250 మంది వివిధ పాఠశాలల బాల, బాలికలు పాల్గొనాలని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులకు దివంగత వంగవీటి హనుమంతరావు జ్ఞాపకార్థం వారి కుమారులు రూపేష్, సతీష్‌లు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఎంఈవో సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు దేవిశెట్టి రవి, సుధీర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మైసయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, అని ్న మండలాల ప్రభుత్వ, ప్రైవేట్ గురుకుల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడి గ్యారంటీ కార్డులు అందజేత



*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వం పేద కుటుంబాలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే పథకం గ్యారంటీ కార్డులను గురువారం మున్సిపాల్టీ పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన ్య లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 5 గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార ్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, నాయకులు గొట్టెముక్కల రాములు, చిలకబత్తిని జయరాజు, బండి భాస్కర్, వార్డు అధికారి లక్ష్మి, ఆర్పీ శ్రీదేవి, ఆశ వర్కర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో అండర్ పాస్‌తో అంధకారం



**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**

తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట-జనగాం హైవే పైన ఏర్పాటు చేసే అండర్ పాస్‌తో ఎంతోమంది జీవితాలు అంధకారం అవుతాయని మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్‌రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లు ఉంటుందని తెలిపారు. సూర్యాపేట-జనగాం, వలిగొండ-తొర్రూర్ రోడ్డుకు ఇరుప్రక్కల ఎంతోమంది చిరు వ్యాపారాలు చిన్నచిన్న షాపులు పెట్టుకోని జీవనం సాగిస్తున్నారు. అండర్ పాస్‌తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బ తింటాయని సుమారు 300 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. ఈ విషయం ఇంతకుముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో అధికారులకు విన్నవించి నిరసనలు కూడా తెలియజేశామని అయి అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రజాభిప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వం పనులు చేయాలి కానీ ప్రజా వ్యతిరేకంగా పనులు చేయవద్దని తెలిపారు. వలిగొండ-తొర్రూర్ హైవే రోడ్డుకు తిరుమలగిరిలో బైపాస్ తీసుకోని వెళ్లడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు అండర్ పాస్ లేకుండా బైపాస్ రోడ్డును తీసుకోని వెళ్లాలని కోరారు. లేని యెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని చెప్పారు.

## పాఠశాలల్లో స్వచ్ఛతపై విద్యార్థులచే ప్రతిజ్ఞ

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పాఠశాల స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. 5వ వార్డులో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఎన్విరామెంట్ ఇంజనీర్ అఖిల, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మహిళ సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి పాలన అభినందనీయం

**మోత్కూర్ ప్రభాతవార్త:**



రాష్ట్రంలో పారదర్శకత పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమని ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని మంత్రులందరూ వారి దృష్టికి వచ్చిన సమస్యలను యుద్ధ ప్రాతిపదిక పరిష్కరించడం ప్రజాపాలనకు తోడ్పడుతుందని ఆయన తెలిపారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నేటి పాలకులు, అధికారులు చొరవత చూపడం అభినందనీయం అన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే ఉద్దేశంతో గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కడారి సైదులు, నాగులపెల్లి దేవగిరి, పరమేష్ గూడెపు, గజ్జెల్లి రవి, గూడెపు నరేష్, బాలెంల రాజు తదితరులు ఉన్నారు.

## పోస్టర్ మేలా పోటీలో కేజీవీబీ విద్యార్థినికీ ద్వితీయ బహుమతి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



అడోలసెన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ సెల్ స్కార్ట్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్, జీవన నైపుణ్యాలు అనే అంశంపై జిల్లా స్థాయిలో గురువారం భువనగిరిలో పోస్టర్ మేలా పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలలో అడ్డగూడూరు కేజీవీబీ పదోతరగతి విద్యార్థిని డీ.అనుష ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు ఎస్ఓటి సరిత తెలిపారు.

## తుంగతుర్తి వార్త




## అండర్ పాస్ నిర్మించాలని గ్రామస్తుల రాస్తారోకో

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్తులు రోడ్డు పనులు నిలిపివేయాలని నినాదం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో తుంగతుర్తి స్థానిక ఎమ్మెల్యేకు మరియు ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేదని అందుకే నిరసనగా రోడ్డుపై రాస్తారోకో చేస్తున్నామని వారు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి మా తొండ గ్రామంలో నిర్మాణాలు చేయాలని అధికారులు కోరారు.

## పార్టీల ప్రతినిధులతో సమావేశం

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**




తిరుమలగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అన్ని పార్టీల మండల పార్టీ అధ్యక్షులతో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.లాజర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.నరసింహరావు, ఎంపిఓ భీమ్‌సింగ్, వివిధ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలో పోషణ అభినయ్ కార్యక్రమం

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో అభినయ్ పోషణ కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మంగమ్మ ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలు మరియు ఆకు కూరలలో ఉండే పోషక విలువల గూర్చి వివరించడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతం పిల్లలకు ఎంతో ఉపయోగం మరియు పిల్లల ఎదుగుదలకు ఉపకరిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.భూషణమ్మ, సునిత, పుష్పలత, ఆశాలు లక్ష్మి, సునిత, శోభ, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కేరు బిడ్జిని రెండు వరుసలు(వెడల్పు) చేయాలి

### -ప్రభుత్వ విప్ బీర్లకు బీఆర్ఎస్ఎస్ వినతి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్-గుండాల మండలాల మధ్య ఉన్న బిక్కేరు బిడ్జిని రెండు వరుసలు(వెడల్పు) చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మోత్కూర్‌కు వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బ్రిడ్జిని వెంటనే రెండు వరుసలు చేసే చర్యలు తీసుకోవానలి కోరగా బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నరసయ్య, చల్లోజు నరసింహ్మాచారి, పట్టూరి అంజయ్య, ఎర్రబెల్లి మధు, దేవాంజీ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే వెంటనే దరఖాస్తు చేయాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రదర్శించామని, ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉన్నవారు వెంటనే దరఖాస్తులు చేయాలని కోరారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను గ్రామ ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే 21వ తేదిలోపులో గ్రామ పంచాయితీలో దరఖాస్తులు చేయాలన్నారు. అభ్యంతరాలను 26వ తేదిలోపు పరిష్కరించడం జరుగుతుందని, 28న ఫైనల్ ఓటర్ల జాబితాలను గ్రామ పంచాయితీలో ప్రదరి ్శస్తారని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ సమావేశంలో ఎంపివో తిరునగరు గోపి, గ్రామ



పంచాయితీల కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ బెస్ట్ అవార్డును అందుకున్న వసతిగృహ అధికారిణి

*రామన్నపేట, సెప్టెంబరు19 ప్రభాతవార్త*

నేషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ అవార్డు షీల్డ్, ప్రశంసా పత్రాన్ని మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహ అధికారిణి డి.రాజాలుభాయి గురువారం హర్యాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందుకున్నారు. జాతీయ ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ నుండి దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినిల అభ్యున్నతి కోసం సామాజిక, విద్య, సేవారంగాలలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా రాజాలుభాయి మాట్లాడుతూ వసతిగృహ బాలికలకు విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా విద్యను అందించడంలో మరింత కృషి చేస్తానని, ఈ అవార్డు



రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని తన భాధ్యతను మరింతగా పెంచిదన్నారు. అనంతరం రాజాలుభాయిని పలువురు గిరిజన సంఘం నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.

## కురుమసంఘం వినాయకునికి ప్రత్యేక పూజలు

*రామన్నపేట, సెప్టెంబరు19 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కురువ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి గురువారం బి.జె.పి సీనియర్ నాయకులు సింధం లింగయ్య తన కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన వేలంపాటలో 91,116 రూపాయలతో అడ్డూ ప్రసా దాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టఐ శ్వార్యాలతోటి సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటె లక్ష్మణ్, ఈతాకుల క్రాంతికుమార్, మోటె మల్లేష్, గొరిగె నర్సింహ, బండా లింగస్వామి, మిర్యాల మల్లేష్, గొరిగె బీరప్ప, ఎర్ర అంజయ్య, జమ్మి నరేష్, గొరిగె నరేష్, మోటె రమేష్, మోటె మదన్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు తగదు

*ఆలేరు ప్రభాతవార్త:*

రుణమాఫీ అమలుకాని రైతులు, రైతు నాయకులు పోరుబాట పట్టాం ు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో రైతులు నేడు ఛలో ప్రజాభవన్ పిలుపు మేరకు రైతులకు తన మద్దతు ఇచ్చేందుకు వెళుత ున్నావ న్న ముందస్తు సమా చారంతో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, ఏసీ రెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గంప విజయ్, సముద్రాల రవి కుమార్, పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వందశాతం రుణమాఫీ చేస్తామని సగం మందికి కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడన్నారు. అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతులు నేడు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా అక్కడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ హయాంలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా అణచివేస్తున్నదని ఆరోపించారు. రైతుల పక్షాన పోరాడే బీఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు తగదన్నారు. ఆరుగ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు.

# హెచ్‌డబ్ల్యూఓ డి.రాజాలుబాయికి నేషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ అవార్డు షీల్డ్

*మోత్కూర్ ప్రభాతవార్త:*



జాతీయ ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ నుండి దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీల అభ్యున్నతికోసం సామాజిక విద్య, సేవారంగాలలో విశిష్ట సేవలకు గుర్తింపుగా హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయచే మోత్కూర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా ఎస్‌సీ బాలికల వసతి గృహాము షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ, వసతి గృహ సంక్షేమ అధికారిని డి.రాజాలుబాయి హెడబ్ల్యూఓకి గురువారం హైదరాబ్రాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్డు, గవర్నర్ నివాసం నందు నేషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ అవార్డు షీల్డ్, ప్రశంస పత్రము అందించారు. మాతృభాష తెలుగు సాహిత్య, సంస్కృతిక, సామాజిక విభిన్న రంగాలలో ప్రతిభావంతులను ప్రోత్సహించి వారి సేవలకుగాను భావితరాలకు తెలిసేలా పురస్కారాన్ని అందించారు. అవార్డుతోపాటుగా పుస్తకం, జ్ఞాపికను అందుకున్న డి.రాజాలుబాయిని ఘనంగా సన్మానించారు.

## జగన్మోహన్ ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

*ఆలేరు ప్రభాతవార్త:*

టీజీఓ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సి.జగన్మోహన్ ప్రసాద్‌ను గురువారం ఆలేరు ప్రభుత్వ ఐటిఐ, భువనగిరి ఉద్యోగస్తులు వై.బాబు, ఏ.శ్రీనివాసులు, ఎస్.ప్రవీణ్‌కుమార్, ఆరుట్ల సుకృత్, పుప్పాల రాజ్‌కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పెంచికల్‌దిన్న వైద్యాధికారిగా సౌమ్యశ్రీ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచి కల్‌ది న్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా సౌమ్యశ్రీ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ వైద్యాధికారిగా పని చేస్తున్న సీతామ హాలక్ష్మి మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ కాగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రెండవ వైద్యాధికారిగా పని చేస్తున్న సౌమ్యశ్రీ పెంచికల్‌దిన్నకు బదిలీ కాగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

## వరద బాధితులు 300 కుటుంబాలకు రూ.3,60,000 విలువ గల సరుకులు, బియ్యం పంపిణీ

*మేళ్లచెరువు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం, రేవూరుతోపాటు పలు గ్రామాల్లో ఇటీవల భారీ వర్షాలు, వరదలకు లోతట్టు ప్రాంతాల ఇండ్లలోకి వరద నీరు పోయి తీవ్రంగా నష్టపోయిన 300 బాధిత కుటుంబాలకు గురువారం రేయిన్ సిమెంట్ ఇండస్ట్రీయస్ పబ్లిక్ రిలేషన్ డిజిఎం, రిటైర్డ్ డీఎస్పీ శ్రీరామ్ అంజయ్య, మీకోసం మేము (మీటు వియ్) సేవా సంస్థ నిర్వాహకులు శ్రీరామ్ కిరణ్, మోటుపల్లి సాగర్, నాళం శంకర్ ఆధ్వర్యంలో రూ.3 లక్షల 60 వేల విలువగల బియ్యం , కిరాణా సరుకులు, చద్దర్లు, పలు సామాన్లు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్య క్రమాలలో గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# గ్రామాలలో ముమ్మరంగా పరిశుభ్రత, శ్రమదానం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని మేళ్లచెరువు, వెంకటరామాపురం, ఎర్రగటు ్టతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలిక ుంటతండా, కందిబ ండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండా, రామాంజనేయతండా గ్రామాల్లో గురువారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రత, పారిశుద్ధ ్యం, శానిటేషన్, క్లోరినేషన్, ప్లాంటేషన్, పలు కార్యక్రమాలను ముమ్మరంగా శ్రమదానం ద్వారా నిర్వహించారు. ప్రతి ఇంటిలో, పరిసరాల్లో మురికి నీటిని తొలగించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదంపై హర్షం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

జెమిలి ఎన్నికలకు కేంద్ర క్యాబినెట్ అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం చారిత్రక నిర్ణయం అని బీజేపీ మోత్కూర్ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య గురువారం హర్షం వ్యక్తం చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఒకే ఎన్నిక భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు జమిలి ఎన్నికలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

# వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలోని అన్ని కేజీబివిలు, మోడల్ పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలోని అన్ని కేజీబివిలు, మోడల్ పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోషణ అభియాన్‌పై మహిళ శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిడిపిఓలు, అంగన్‌వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిడిపిఓలు. వైద్యాధికారులు ఆర్‌బిఎస్‌కే కింద అన్ని కేజీబివీలు, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని అన్నారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లలు, వయసుకు తగ్గ బరువు లేమితో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలని అనంతరం వారికి సరైన పౌష్టికాహారం అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని ఈ విషయంలో తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు, దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రులలో 24 గంటలు ప్రసవాలు జరిగే విధంగా ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించడం జరిగిందని అందువలన అంగన్‌వాడీ టీచర్లు ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీలు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు అయ్యేలా చూడాలని దీనివల్ల ఆపరేషన్లు జరిగే సంఖ్య తగ్గుతుందని తెలిపారు. అలాగే మహిళ గర్భం దాల్చిన తర్వాత తక్షణమే రిజిస్ట్రేషన్ చేయించడం ప్రతి నెలా క్రమం తప్పకుండా ఏఎన్‌సి పరిశీలన, మందుల వినియోగం తదితర వాటన్నింటిపై నిర్లక్ష్యం చేయకుండా డెలివరీ అయ్యే వరకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రాథమిక పూర్వ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా ఇవ్వాలని ఇందుకు గాను అంగన్‌వాడీ కేంద్రాలు పద్ధతి ప్రకారం పనిచేయాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేకించి పని విభజనను చేసుకోవాలని ప్రభుత్వం నిర్ధేశించిన సమయం ప్రకారం కేంద్రాలు పనిచేయాలని ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు నూటికి నూరు శాతం కేంగంటలను నడపాలని అంగన్‌వాడీ కేంద్రంలో చేరిన పిల్లల హాజరు తప్పనిసరిగా 90 శాతం ఉండాలని ప్రభుత్వం అనుమతించిన ఆమోదించిన సిలబస్‌ను తప్పకుండా పిల్లలకు బోధించాలని నెలవారీగా చేసే కార్యక్రమాలపై షెడ్యూల్‌ను రూపొందించాలని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే సేవలను సరైన విధంగా లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని రికార్డులను సవ్యంగా నిర్వహించాలని అన్నారు. ఇకపై గ్రామపంచాయతీ తనిఖీ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను సైతం తనిఖీ చేస్తామని చెప్పారు. మరుగుదొడ్లు లేని 240 అంగన్‌వాడీ కేంద్రాలలో రానున్న 15 రోజుల్లో నిర్మించాలని డిపిఓను ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించే బిఎల్‌ఓ విధులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణంద్ర, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ ఇన్‌చార్జి అధికారి రాజ్‌కుమార్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి రమేష్, డిపిఓ మురళి, మెప్మా పిడి కరుణాకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోషణ అభియాన్‌పై రూపొందించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ ఉత్సవాలు

## ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట :

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శోభాయాత్ర గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎలాంటి అవాఛనీయ సంఘటన జరగకుండా ఎలాంటి వివాదాలు లేకుండా అధికారుల సూచనల మేరకు గణేష్ నవరాత్రులు, శోభాయాత్ర, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకున్న ప్రజలకు, భక్తులకు ఉత్సవ కమిటీలకు, సమన్వయంతో పనిచేసిన అధికారులకు, ఏర్పాటు చేసిన సిబ్బందికి పోలీస్ శాఖ తరుపున ధన్యవాదాలు అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన చోటు




చేసుకోలేదని తెలిపారు. ఇలాంటి సంస్కృతిని భవిష్యత్తులో కొనసాగించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలనిని కోరారు. సమన్వయంతో పనిచేసిన అధికారులు ఉండాలని కోరారు. సమన్వయంతో పనిచేసిన అధికారులు అందరికీ, బందోబస్తు విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ఉండ్రుగొండ అభివృద్ధికి ప్రణాళిక

ప్రభాతవార్త, సూర్యాపేట :

సూర్యాపేట జిల్లాలో ఎంతో చరిత్ర కలిగిన ఉండ్రుగొండ అభివృద్ధికి అందరి తోడ్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేద్దామని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా చేయవలసిన కార్యక్రమాలపై ముందస్తు సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఉండ్రుగొండ అభివృద్ధి కమిటి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రతిసంవత్సరం అక్టోబర్ 27వ తారీఖున నిర్వహించే పర్యాటక దినోత్సవం ఈసారి ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహించుటకు అక్కడ చేయవలసిన ఏర్పాట్లపై కలెక్టర్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఉండ్రుగొండ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.రామయ్య మాట్లాడుతూ ఉండ్రుగొండ చారిత్రాత్మక ఆనవాళ్లు కలిగిన కొండలు, ప్రాచీన దేవాలయాల అభివృద్ధి చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ని డాక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఉండ్రుగొండ యొక్క చరిత్రను డాక్టర్ కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉండ్రుగొండ చరిత్రను విన్న తర్వాత దీని చరిత్రను పుట్టుపూర్వోత్రాలను పర్యటనలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేద్దామని, ముందుగా కొండ పైన ఉన్న పలు చారిత్రాత్మక ప్రదేశాలతో పాటు, ఆలయ పరిసర ప్రాంతాలలో అభివృద్ధికి తగు చర్యలు చేపట్టి ఈ ప్రాంతాన్ని ఆహ్లాద ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దడానికి కృషి చేద్దామని కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 27వ తారీఖున ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకొనుటకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ గిరి దుర్గ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.రామయ్య, సెక్రెటరీ మహేశ్వరం రవిచంద్ర, సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి. రామ్మూర్తి, మాజీ డీలర్ శ్రీరాములు, న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ ఇంచార్జి పి. కృష్ణమోహన్, దేవాలయ కమిటీ ఛైర్మన్ సకిలం కృష్ణ కుమార్ పాల్గొన్నారు.




# మెరుగైన వైద్య సేవలు అందించాలి. డిఎస్‌పి రవి

ప్రభాతవార్త, సూర్యాపేట

ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉత్తమమైన మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూర్యాపేట డిఎస్పీ జి రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో డాక్టర్ వినోద్, డాక్టర్ నిఖితల సారథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భవ్యపిల్లల ఆసుపత్రిని ఆయన ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి సంపూర్ణ నమ్మకం కలిగించేలా వైద్య సేవలు అందించాలని ప్రతి పేద వారికి కూడా మంచి వైద్యం అందించిన నాడు మీకు మీ ఆసుపత్రికి గొప్ప పేరు ప్రతిష్టలు పెరిగి మీరు గొప్పవారు కావాలని టౌన్‌లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని అన్నారు. అనంతరం డాక్టర్ వినోద్, డాక్టర్ నికితలు మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్‌తో పాటు పీడియాట్రిక్ అందుబాటులో ఉన్నట్లు నెలలు నిండని పిల్లలకు తమ వద్ద ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అంతేకాకుండా ఎమర్జెన్సీ కేసులు పాయిజన్, పాము, తేలు కాటుకు ఆసుపత్రిలో వైద్య సేవలు అందించబడునని అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు ఫోటో థెరపీ సౌకర్యంతో పాటు ఆక్సిజన్ అందించే సౌకర్యం ఉన్నట్లు ఆసుపత్రిలో సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తామని సూర్యాపేట పరిసర ప్రాంత ప్రజలు తమ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి స్త్రీల సమాజం అధ్యక్షురాలు పెద్దపంగు కవిత, ఆసుపత్రి సిబ్బంది బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఉజ్జయినీ ఆలయాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ దంపతులు

ప్రభాతవార్త, సూర్యాపేట :

రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్



కుమార్ రెడ్డి ఆయన సతీమణి కోదాడ శాసనసభ్యురాలు పద్మావతీ రెడ్డి దంపతులు బుధవారం రోజున మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత ప్రాశస్త్యం చెందిన ఉజ్జయినిలోని మహా కాళేశ్వర జ్యోతిర్లింగ ఆలయాన్ని సందర్శించారు. తెలంగాణా రాష్ట్రం రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ మంత్రి ఉత్తమ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించాం

# అదృశ్యమైన గురుకుల విద్యార్థులు ఇబ్రహీంపట్నం వద్ద లభ్యం

## మీడియాకు వివరాలు వెల్లడించిన డిఎస్‌పి గిరిబాబు

*దేవరకొండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

మండలంలో కొండభీమనపల్ల పరిధిలో మైనార్టీ గురుకుల పాఠశాల నుంచి మంగళవారం అదృశ్యమైన ముగ్గురు విద్యార్థులను రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు డిఎస్పి గిరిబాబు గురువారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. 10వ తరగతి చదువుతున్న ఎస్.కె. తౌపిక్ ఉమేర్, అబ్దుల్ రెహమాన్, ముజీబ్ మంగళవారం ముగ్గురు కనిపించకుండా వెళ్ళిపోయారని గురుకుల ఇంచార్జి ప్రిన్సిపాల్ దేవరకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దేవరకొండ, కొండమల్లేపల్లి పోలీసులు 5 బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం రాత్రి వారిని ఇబ్రహీంపట్నం వద్ద గుర్తించి దేవరకొండ పోలీస్ స్టేషన్‌కి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ సమక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు. కేసును చేదించిన పోలీసు బృందాలను జిల్లా ఎస్పి, దేవరకొండ డిఎస్పి అభినందించారు. సిఐ నరసింహులు ఉన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

రాజాపేట ప్రభాతవార్త:



రైతుల కోసం ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని బీఆర్ఎస్ రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన సందర్భంగా సట్టు తిరుమలేష్ మాట్లాడారు. రుణమాఫీ అమలు కాని రైతులు, రైతు నాయకులు పోరుబాట పటట్టారని, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో రైతులు తలపెట్టిన ఛలో ప్రజాభవన్ పిలుపు మేరకు రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చేందుకు వెళుతున్నామన్న ముందస్తు సమాచారంతో అక్రమ అరెస్టు చేశారన్నారు. రాజాపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎర్రగోగుల జశ్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్, పాల చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్, యువజన విభాగ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, రాజాపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశంలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీఎం రేవంత్ రెడ్డి వందశాతం రుణమాఫీ చేస్తామని సగం మందికి కూడా మాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడన్నారు. అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతులు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా అక్కడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ హయాంలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా అణచివేస్తున్నదని ఆరోపించారు. రైతుల పక్షాన పోరాడే బీఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు తగదన్నారు. ఆరుగ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డీఏలను వెంటనే విడుదల చేసి, అన్ని పెండింగ్ బిల్లులను చెల్లించాలి

## -తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి

## -తపస్ సభ్యత్వ కార్యక్రమానికి రాజాపేట మండలంలో అద్భుత స్పందన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఉపాధ్యాయలోకం నుండి విశేష స్పందన లభించిందని సంఘ నాయకులు తెలిపారు. మండలంలో కార్యక్రమంలో పాల్గొన్న తపస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 5 డిఏలను విడుదల చేసి పెండింగ్ బిల్లులు అన్ని ఏకాలంలో చెల్లించాలని, ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ముఖ్యమైనది సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని, జూలై నెలలో బదిలీ అయిన ప్రమోషన్ పొందిన టీచర్ల గత నెల జీతాలు సెప్టెంబర్ 19వ తేదీ వచ్చిన ఇప్పటివరకు వారి ఖాతాల్లో జమ చెయ్యలేదని వెంటనే వేతనాలు చెల్లించి వేతన జీవుల బాధలు తీర్చాలని, ఆదర్శ పాఠశాల టీచర్లకు బదిలీలతో పాటు ప్రమోషన్లు చేపట్టాలని, కేజీబీవీ టీచర్ల, సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, జీపీఫ్ బిల్లులు, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాజాపేట మండల ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షులు పలుగుల రాజు, సంఘ సభ్యులు నాందేవ్, మోహన్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తపస్ సభ్యులు రాజాపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్, యుపీఎస్, పీఎస్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రాజాపేట మండల స్థాయి క్రీడోత్సవాలు

## -జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచాలని ఆశాభావం

## -ఉత్సాహంగా పాల్గొన్న వివిధ పాఠశాలల బాలికలు

రాజాపేట ప్రభాతవార్త:



పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం రాజాపేట మండల స్థాయి క్రీడోత్సవాల ప్రారంభం అట్టహాసంగా జరిగింది. రాజాపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మొదటిరోజు వివిధ పాఠశాలల బాలికలు ఖో.. ఖో.., వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీపడి పాల్గొన్నారు. తమ ప్రతిభను కబరిచారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. 14 నుంచి 17 సంత్సరాల లోపు బాలికలు ఈ క్రీడలలో పాల్గొన్నారు. మొదటగా ఇట్టి 68వ, ఎస్‌జిఎఫ్ రాజాపేట మండల స్థాయి టోర్నమెంట్ పురస్కరించుకొని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమానికి పి.మధు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి.ఆశ బేగంలు వ్యవహరించగా మండల్ నోడల్ ఆఫీసర్ చందా రమేష్, రఘునాధపురం ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, చల్లూరు ప్రధానోపాధ్యాయురాలు వసంత, బేగంపేట



హెచ్ఎం శోభ, సోమవారం హెచ్ఎం శ్రీనివాసులు, నమిల హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, సింగారం ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, పారుపల్లి హెచ్ఎం శశి కుమార్, బొందుగుల హెచ్ఎం ప్రభాకర్, కురారం ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల, కార్యక్రమానికి భోజనాలు అందిస్తున్న దాత గౌటే లక్ష్మణ్, అన్ని పాఠశాలల పీడీలు పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపిక కావాలని రాజాపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, ఉద్యోగాల భర్తీలో కూడా స్పోర్ట్స్ కోట ఉండడం వల్ల ఆటల పట్ల విద్యార్థులు మరింత ఉత్సాహం చూపాలని, ఆటల వల్ల ఆరోగ్యం శరీర దారుఢ్యం మేధా సంపత్తి పెరుగుతుందన్నారు. ఏ క్రీడలలో విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారో అట్టి విషయాన్ని గుర్తించి మండలంలోని పీడీలందరూ సమిష్టిగా కృషిచేసి వారి నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడలలో గుర్తింపు వచ్చేలా రాణించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం క్రీడాలను ప్రారంభించారు. భోజన దాతలు గౌటి లక్ష్మణ్ సంధిలా భాస్కర్ గౌడ్‌లను, బహుమతి దాతలు ఆరుట్ల సుశీలలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. దాతల ప్రోత్సహం ఎంతో గొప్పదని వారు ప్రశంసించారు. ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రటరీ బెజ్జం బాలకృష్ణ, జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి, ముధసూదన్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



రైతు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని గురువారం ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను, యాదగిరిగుట్ట పోలీస్ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, టౌన్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మండల సీనియర్ నాయకులు గడ్డం చంద్రం, మండల నాయకులు ర్యాకల రాజు, బండి వాసు, దండబోయిన వీరేష్, శ్రీనివాస్ యాదాద్రి తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

# ఓటర్ లిస్టు అభ్యంతరాలను 21లోపు తెలపాలి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ అన్ని గ్రామపంచాయతీలలో, మండల కార్యాలయములలో నోటీసు బోర్డుపై ఈనెల 13న ప్రచురించడం జరిగిందని, ఇట్టి ఓటర్ లిస్ట్ అభ్యంతరములు ఉంటే ఈనెల 21వ తేదీలోపు తెలియజేయాలని తెలిపారు. ఫైనల్ ఓటర్ లిస్ట్ 28 సెప్టెంబర్‌న తయారు చెయ్యవలసి ఉండునని పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు.

# ఎమ్మెల్యే పర్యటనలో కూడా విధులకు హాజరుకానీ మెడికల్ ఆఫీసర్ స్వామిపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం

వలిగొండ ప్రభాతవార్త:



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు సక్రమంగా హాజరు కానీ వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వామిపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం కోసం వచ్చిన సమయంలో కూడా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వామి అందుబాటులో లేడన్నారు. ఎమ్మెల్యే వస్తున్నారని తెలిసిన విధులకు రాకపోవడం చూస్తేనే సాధారణంగా రోజు వారిగా ఎలా విధులకు హాజరవుతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం అనేకమంది ప్రజలు డెంగ్యూ, సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వందలాదిమంది రోగులు హాసుపత్రికి వస్తున్న నేపథ్యంలో అందుబాటులో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్ ఇలా వ్యవహరించడంపై ఉన్నత అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. గతంలో వర్కట్‌పల్లి పిహెచ్‌సిలో ఇదే రకంగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించేవారని గుర్తు చేశారు. అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతోనే నేటికి ఈ రకంగా వ్యవహరిస్తున్నారని జిల్లా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించకుండా వెంటనే అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.